విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తున్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కు నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
99492 22450
ప్రభాత సూర్య
www.suryaa.news

ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
23-5-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 09
సంచిక: 254

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

# ఫ్యూచర్ సిటీ పేరుతో రియల్ వ్యాపారం

### బిఆర్ఎస్ రాగానే ఫ్యూచర్ సిటీ రద్దు చేస్తాం

### మాజీమంత్రి హరీష్ రావు హెచ్చరిక



**హైదరాబాద్, ప్రభాత సూర్య :** బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. అమెరికా పర్యటనలో ఉన్న మాజీ మంత్రి.. కాంగ్రెస్ సర్కార్ చేపడుతున్న ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. ఫార్మా సిటీకి మాత్రమే కేంద్ర పర్యావరణశాఖ అనుమతి ఇచ్చిందని తెలిపారు. డీవియేషన్ ఉంటే రైతుల భూములు వెనక్కి ఇవ్వాలని చట్టంలో ఉందని వెల్లడించారు. ఫార్మా సిటీని కొనసాగిస్తామని ఓ వైపు కోర్టుకు చెబుతూ.

# 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం




2లో

- తెలంగాణ వృద్ధి రేటు 10.7 శాతం
- దేశ సగటు కంటే వేగంగా వృద్ధి రేటు
- పట్టణీకరణతో సేవల రంగానికి భారీ అవకాశాలు
- విద్యార్థుల రుణాలు భవిష్యత్ పెట్టుబడులు
- రూ.5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు వడ్డీ లేని రుణాలు
- బ్యాంకర్ల సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** సంక్షేమ పథకాలు, ఆర్థిక స్వావలంబన, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, మహిళా సాధికారత, మూసీ పునరుజ్జీవంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యతలను ఇస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. శుక్రవారం మహాత్మాజ్యోతి రావు పూలే ప్రజాభవన్ లో జరిగిన 49వ రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ బ్యాంకర్ల సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, స్పెషల్ చీఫ్ సెక్రెటరీ దాన కిషోర్, ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఫైనాన్స్ - ఎ÷-లానింగ్ సెక్రెటరీ గౌరవ్ ఉప్పల్, ఆర్బీఐ రీజనల్ డైరెక్టర్ చిన్మయ మోహన్, ఎస్బీఐ సీజీఎం

# డిప్యూటీ కలెక్టర్ వంశీమోహన్ అరెస్ట్

### ఎసిబి సోదాల్లో భారీగా ఆస్తుల గుర్తింపు



**హైదరాబాద్, ప్రభాత సూర్య :** మేడ్చల్ మల్కాజిగిరి డిప్యూటీ కలెక్టర్ వంశీమోహన్‌ను ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. ఉదయం నుంచి ఆయన కార్యాలయం సహా మరో 11 ప్రాంతాల్లో తనిఖీలు చేశారు. బంధువులు, స్నేహితులు, బినామీల ఇళ్లలో సోదాలు నిర్వహించారు. వంశీమోహన్‌కు సంబంధించిన భారీ ఆస్తులను గుర్తించారు.

# ఆస్కార్ స్థాయి నటుడు జగన్

- తల్లిని, చెల్లిని గెంటేసిన మహానుభావుడు
- రాజకీయం కోసం కుట్రలు, నాటకాలు అలవాటు
- మంత్రి లోకేశ్ ఘాటు విమర్శలు



2లో

# నీచ రాజకీయాలు జగన్‌కు అలవాటే

- తండ్రి శవం ఉండానే సిఎం కోసం పైరవీ
- ఐదేళ్ల పాలనలో ఎపిని భ్రష్టు పట్టించిన ఘనుడు
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శలు



**అమరావతి, ప్రభాత సూర్య :** వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాజకీయ లబ్ధి కోసం ఎంతటి నీచానికైనా దిగుతారని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సొంత తండ్రి మరణాన్ని సైతం రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవడం జగన్‌కే చెల్లిందని, ఆయన వైఖరి అత్యంత బాధాకరమని విమర్శించారు. అమరావతిలో మీడియా



## వడదెబ్బతో రాష్ట్రవ్యాప్తంగా 17 మంది మృతి

**తెలంగాణలోని ఈ 11 జిల్లాల్లో నేడు బయట అడుగుపెట్టొద్దు!**

- పలుచోట్ల 46.5 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు
- నల్గొండలో పొలంలో మంటల్లో చిక్కుకుని రైతు సజీవదహనం
- కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో వర్షాలు పడే అవకాశం

2లో

# లోక్ సభ సీట్లపై నారా లోకేష్ వర్సెస్ షర్మిల

2లో

- నియోజకవర్గాల పునర్విభజనపై లోకేష్ గందరగోళం సృష్టిస్తున్నారని షర్మిల విమర్శ
- జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాది రాష్ట్రాలను శిక్షించవద్దని కాంగ్రెస్ వాదన
- సీట్లు పెంచడం కాదు, పార్లమెంటులో సాపేక్ష ప్రాతినిధ్యమే కీలకమని స్పష్టీకరణ
- దక్షిణాది ప్రయోజనాలపై బీజేపీ స్పష్టమైన రాజ్యాంగ హామీ ఇవ్వలేదని ఆరోపణ
- సమాఖ్య స్ఫూర్తిని వదిలి టీడీపీ ఇప్పుడు బీజేపీని సమర్థిస్తోందని విమర్శ

లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై టీడీపీ నేత నారా లోకేష్ లేనిపోని గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రంగా విమర్శించారు. జనాభా నియంత్రణను విజయవంతంగా అమలు చేసి, మెరుగైన మానవాభివృద్ధి సూచికలను



# తెలంగాణ విద్యా రంగంలో సంచలనం

- విద్యా కమిషన్ ఛైర్మన్ పదవికి ఆకునూరి మురళి రాజీనామా
- విద్యారంగంలో అనేక మార్పులు సూచిస్తూ నివేదిక
- అంతలోనే రాజీనామా చేయడంపై సర్వత్రా చర్చ

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** తెలంగాణ విద్యా రంగంలో సంచలనం చోటుచేసుకుంది. రాష్ట్ర విద్యా కమిషన్ ఛైర్మన్, మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి తన పదవికి రాజీనామా చేశారు. విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావాలనే లక్ష్యంతో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆయనను ఈ కీలక బాధ్యతల్లో నియమించింది. అయితే, తన పదవికి నాలుగు నెలల ముందుగానే రాజీనామా లేఖను ప్రభుత్వానికి సమర్పించడం రాష్ట్ర రాజకీయ, విద్యా వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. తెలంగాణ విద్యా రంగంపై సమగ్ర నివేదికను



# 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం

నీలేష్ ద్వివేది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. 20147 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా నిలిపేందుకు ప్రజా ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తోందని డిప్యూటీ సీఎం స్పష్టంగా చెప్పారు. రాష్ట్రంలో బ్యాంకుల మొత్తం డిపాజిట్లు దాదాపు రూ.9.43 లక్షల కోట్లకు చేరుకోవడం, అడ్వాన్సులు రూ.12.34 లక్షల కోట్లకు చేరుకోవడం గొప్ప విషయమని చెప్పారు. రాష్ట్రం 130.78 శాతం క్రెడిట్-డిపాజిట్ నిష్పత్తితో ముందుకు సాగడం అద్వితీయ విషయని ఆయన చెప్పారు. వ్యవసాయ రుణాల విషయంలో లక్ష్యాలను మించి బ్యాంకులు రుణాలు ఇవ్వడం సంతోషకరమని అన్నారు. రూ.1,65,297 కోట్ల లక్ష్యానికి గాను రూ.1,68,401 కోట్ల వ్యవసాయ రుణాలు పంపిణీ చేసి 101.88 శాతం సాధించడం గర్వించదగ్గ విషయంగా చెప్పారు. వ్యవసాయం తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక. రైతులు, పాడి రైతులు, మత్స్యకారులు మరియు అనుబంధ రంగాలకు కిసాన్ క్రెడిట్ కార్డు సహా వివిధ పథకాల ద్వారా బ్యాంకులు అందిస్తున్న మద్దతు అభినందనీయం అని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం పారిశ్రామిక రంగంలో దేశంలోనే అత్యంత వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఒకటని డిప్యూటీ సీఎం చెప్పారు. ఈ నేపథ్యంలో బ్యాంకులు సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలు, మహిళ, దళిత, గిరిజన యువ పారిశ్రామికవేత్తలకు రుణాల పంపిణీపై బ్యాంకులు మరింత దృష్టి పెట్టాలని అన్నారు. విద్యార్థులకు ఇచ్చే రుణాల విషయంలో బ్యాంకులు మరింత సానుకూల దృక్పథంతో ముందుకు రావాలని ఆయన చెప్పారు. విద్యార్థులకు ఇచ్చే రుణాలు యువతపై మనం పెట్టే భవిష్యత్ పెట్టుబడి అని ఆయన చెప్పారు. సంక్షేమం-అభివృద్ధి రెండింటిని జోడెడ్లుగా పరుగులు తీయగలవని ప్రజాప్రభుత్వం చేతల్లో నిరూపించిందని అన్నారు. సమగ్రాభివృద్ధి, రైతు సంక్షేమం, మహిళా సాధికారత, ఉపాధి సృష్టి పట్ల మా ప్రభుత్వం కట్టుబడి ఉందని మరోసారి ఆయన పునరుద్ఘాటించారు. నేడు ప్రపంచమంతా పునరుత్పాదక ఇంధనరంగంపై దృష్టి సారిస్తోందన్నారు. అందులో భాగంగా ప్రజాప్రభుత్వం కూడా సౌరశక్తి విభాగంలోస్థిరమైన ప్రగతిని సాధిస్తోందన్నారు. సౌరశక్తి ప్రాజెక్టులు, రూఫ్‌టాప్ సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు మరియు ఇతర పర్యావరణ అనుకూల కార్యక్రమాలకు బ్యాంకులు చురుగ్గా రుణ సహాయం అందించాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. సామాజిక భద్రత, బీమా పథకాల పరిధిలోకి రాష్ట్ర ప్రజలను తీసుకురావాలన్నారు. బ్యాంకులు కేవలం డబ్బు డిపాజిట్ చేసే, రుణాలు ఇచ్చే ఆర్థిక సంస్థలుగానే కాకుండా, రాష్ట్ర వ్యూహాత్మక అభివృద్ధి భాగస్వాములుగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ప్రజల డబ్బు అంతా బ్యాంకులకే చేరుతుంది, కాబట్టి ఆ నిధులను ఏ రంగాల అభివృద్ధికి రుణాలుగా ఇస్తున్నామనేది చాలా ముఖ్యం. రాష్ట్ర ఆర్థిక వృద్ధికి, ఉపాధికి ఏ రంగం ఎక్కువ దోహదపడుతుందో ఆలోచించి బ్యాంకులు వ్యూహాత్మకంగా రుణాలు అందించాలన్నారు. ప్రజాప్రభుత్వం 2047 ఆర్థిక సంవత్సరం నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది పెద్ద కల. తెలంగాణ ప్రస్తుత వృద్ధి రేటు చూస్తుంటే ఇది ఖచ్చితంగా సాధ్యమేనని స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశ సగటు వృద్ధి రేటు 8.2? గా ఉంటే, తెలంగాణ వృద్ధి రేటు 10.7 శాతంతో దూసుకుపోతోందని చెప్పారు. దేశ సగటు తలసరి ఆదాయం ?2.1 లక్షలుగా ఉంటే, తెలంగాణ తలసరి ఆదాయం ?4.18 లక్షలతో దేశంలోనే అగ్రగామిగా ఉందని ఉప ముఖ్యమంత్రి గర్వంగా ప్రకటించారు. తెలంగాణ ప్రజాప్రభుత్వం మూసీ నది పునరుజ్జీవనం, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం అత్యంత వేగంగా పూర్తి చేయడంకూడా ప్,ధాన లక్ష్యాలుగా నిర్దేశిరచుకుని ముందుకు సాగుతోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. తెలంగాణలో వేగంగా పట్టణీకరణ జరుగుతోందని అన్నారు. ఈ నేపథ్యంలో సేవల రంగాని అధిక అవకాశాలు ఉంటాయని ఆయన చెప్పారు. హిళా ఆర్థిక సాధికారత కోసం రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల వడ్డీ లేని రుణాలు రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచుతున్నట్లు ఈ సందర్భంగా చెప్పారు. ఈ సంవత్సరం హైదరాబాద్ నగరంలో మహిళా సంఘాలకు రుణ పంపిణీ యుద్ధప్రాతిపదికన దృష్టి సారించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.

## వడదెబ్బతో రాష్ట్రవ్యాప్తంగా 17 మంది మృతి

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణను భానుడు చెలరేగిపోతున్నాడు. నిప్పుల కొలిమిలా మారిన రాష్ట్రంలో ఎండల తీవ్రత రానున్న రోజుల్లో మరింత పెరగనుంది. శుక్రవారం రాష్ట్రంలోని 11 జిల్లాల్లో తీవ్ర వడగాలులు వీస్తాయని భారత వాతావరణ శాఖ (×వీణ) హెచ్చరించింది. ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, నాగర్‌కర్నూల్ జిల్లాల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే తప్ప బయటకు రావొద్దని సూచించింది.గురువారం రాష్ట్రంలో ఎండల తీవ్రత రికార్డు స్థాయికి చేరగా, వడదెబ్బ కారణంగా ఒక్కరోజే 17 మంది ప్రాణాలు కోల్పోవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ఉమ్మడి నల్గొండ, వరంగల్ జిల్లాల్లో నలుగురు చొప్పున, కరీంనగర్‌లో ముగ్గురు, ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, ఖమ్మం జిల్లాల్లో ఇద్దరు చొప్పున మృత్యువాత పడ్డారు. పెద్దపల్లి జిల్లా ముత్తారం, సూర్యాపేట జిల్లా మునగాలలో అత్యధికంగా 46.5 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. అనేక ఇతర ప్రాంతాల్లో కూడా ఉష్ణోగ్రతలు 46 డిగ్రీలు దాటాయి.ఎండల తీవ్రత ఒకవైపు అయితే.. అగ్నిప్రమాదాలు మరోవైపు పెను విషాదాన్ని మిగులుస్తున్నాయి. నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలంలో వరి కొయ్యలకు నిప్పుపెడుతూ ప్రమాదవశాత్తు మంటల్లో చిక్కుకుని నూనెముంతల సత్తయ్య (72) అనే రైతు సజీవదహనమయ్యాడు. మహబూబాబాద్, జనగామ జిల్లాల్లో పంట పొలాలకు నిప్పంటుకోవడంతో వందల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. హైదరాబాద్ పాతబస్తీలోని ఓ దుస్తుల దుకాణంలో జరిగిన అగ్నిప్రమాదంలో సుమారు రూ. 2 కోట్ల ఆస్తి నష్టం సంభవించింది.ఎండల తీవ్రతకు మనుషులే కాదు, మూగజీవాలు కూడా బలైపోతున్నాయి. రంగారెడ్డి, ఖమ్మం జిల్లాల్లోని కోళ్ల ఫారాల్లో వేడికి తట్టుకోలేక వందల సంఖ్యలో కోళ్లు మృత్యువాత పడ్డాయి. వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పుల వల్ల కొత్తగూడెం, ఖమ్మం, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో కొన్నిచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. ఒకవైపు భరించలేని ఎండలు, మరోవైపు అకాల వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## తెలంగాణ విద్యా రంగంలో సంచలనం

ప్రభుత్వానికి సమర్పించిన అనంతరం ఆకునూరి మురళి ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. విద్యా సంస్కరణల నివేదిక పూర్తి కావడంతో తన బాధ్యత ముగిసిందని పేర్కొంటూ, తన రాజీనామా లేఖను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సమర్పించారు. విద్యా సంస్కరణల కోసం ఏర్పాటు చేసిన తొలి విద్యా కమిషన్ చైర్మనే ఇలా అర్ధాంతరంగా తప్పుకోవడంతో, రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వ విద్యా విధానాలు, నూతన విద్యా చట్టాల రూపకల్పన ఏ మలుపు తిరుగుతుందనేది ఆసక్తికరంగా మారింది.ఇంకా నాలుగు నెలల పదవీ కాలం మిగిలి ఉండగానే ఆయన ఈ పదవి నుంచి తప్పుకోవడం గమనార్హం. ఈ సందర్భంగా తనకు అవకాశం కల్పించిన తెలంగాణ ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలుపుతూ.. తన రాజీనామా విషయమై సీఎం కార్యదర్శికి కూడా ముందస్తు సమాచారం పంపారు. ఆకునూరి మురళి నేతృత్వంలోని విద్యా కమిషన్ ఇటీవల ప్రభుత్వానికి సమర్పించిన కొన్ని సిఫార్సులు తీవ్ర వివాదానికి దారితీశాయి. ముఖ్యంగా రాష్ట్రంలో ఉపాధ్యాయులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది వేతనాలు మార్కెట్ ప్రమాణాల కంటే చాలా ఎక్కువగా ఉన్నాయని, వాటిని సమీక్షించి 'హేతుబద్ధీకరించాలని' కమిషన్ చేసిన వ్యాఖ్యలపై ఉపాధ్యాయ సంఘాలు భగ్గుమన్నాయి. దీనికి తోడు ఇంటర్మీడియట్ బోర్డును రద్దు చేసి, ఇంటర్ విద్యను కూడా పాఠశాల విద్యలోనే విలీనం చేయాలనే ఆలోచనలపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఈ సిఫార్సులపై ప్రతిపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీలతో పాటు ఉపాధ్యాయ సంఘాలు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టాయి. ఏసీ రూమ్‌లలో కూర్చుని క్షేత్రస్థాయి పరిస్థితులు తెలియకుండా ఇలాంటి నివేదికలు ఇచ్చారంటూ ప్రతిపక్ష నేతలు కమిషన్‌పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వ బడులను కార్పొరేట్ స్థాయికి ధీటుగా మార్చాలనే పట్టుదలతో ఉండే ఆకునూరి మురళి.. గతంలో ఏపీ విద్యాశాఖలోనూ కీలక బాధ్యతలు నిర్వహించారు. అయితే తెలంగాణ విద్యా కమిషన్ సిఫార్సుల చుట్టూ ముసిరిన రాజకీయ జగడం, ఉపాధ్యాయ లోకం నుంచి వచ్చిన తీవ్ర వ్యతిరేకత, అంతర్గత ఒత్తిళ్ల వల్లే ఆయన ఈ పదవి నుంచి తప్పుకోవాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.

# లోక్ సభ సీట్లపై నారా లోకేష్ వర్సెస్ షర్మిల

సాధించిన దక్షిణాది రాష్ట్రాలను రాజకీయంగా శిక్షించకూడదన్నదే తమ పార్టీ స్పష్టమైన వైఖరి అని ఆమె పునరుద్ఘాటించారు. కేవలం లోక్‌సభ స్థానాల సంఖ్యను పెంచడం ద్వారా దక్షిణాది రాష్ట్రాలకు రక్షణ లభించదని, పార్లమెంటులో వాటి సాపేక్ష ప్రాతినిధ్యం, రాజకీయ పలుకుబడి తగ్గకుండా చూడటమే అసలైన సవాల్ అని ఆమె అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత పి.చిదంబరం ట్వీట్ కు బదులిస్తూ నారా లోకేష్ చేసిన పోస్ట్ పై షర్మిల ఈ విధంగా స్పందించారు.ఈ అంశంపై శుక్రవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. "దక్షిణాది రాష్ట్రాల గొంతుకను తగ్గించే ఎలాంటి పునర్విభజన ప్రక్రియనైనా కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచీ వ్యతిరేకిస్తోంది. దీనిపై తిరుగులేని రాజ్యాంగ హామీ ఉండాలని మేం డిమాండ్ చేశాం. ఆర్టికల్ 81 ప్రకారం చూస్తే, ఆంధ్రప్రదేశ్‌కు సంఖ్యాపరంగా సీట్లు పెరిగినా, అధిక జనాభా ఉన్న ఉత్తరాది రాష్ట్రాలతో పోలిస్తే దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్య బలం, నిర్ణయాధికారం తగ్గిపోయే ప్రమాదం ఉంది," అని షర్మిల ఆందోళన వ్యక్తం చేశారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈ సమస్యకు ప్రత్యామ్నాయాలను అన్వేషించడంలో విఫలమైందని ఆమె ఆరోపించారు. "రాజ్యాంగ నిపుణులు సూచించినట్లుగా స్థానిక సంస్థలను బలోపేతం చేయడం, రాష్ట్రాలకు, స్థానిక సంస్థలకు మరిన్ని ఆర్థిక, పరిపాలనా అధికారాలు ఇవ్వడం, వికేంద్రీకరణను ప్రోత్సహించడం వంటి మార్గాలను కేంద్రం ఏమాత్రం పట్టించుకోలేదు. కేవలం లోక్‌సభ సీట్లను పెంచడమే ఏకైక పరిష్కారంగా చూపింది," అని ఆమె పేర్కొన్నారు.

నరేంద్ర మోదీ ప్రభుత్వ హయాంలో పార్లమెంటు సమావేశాల రోజుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయిందని, ఇప్పటికే జాతీయ చర్చల్లో దక్షిణాది రాష్ట్రాల వాణిని అణచివేస్తున్నారని షర్మిల విమర్శించారు. "సమాఖ్య సమతౌల్యాన్ని, పార్లమెంటరీ పనితీరును కాపాడకుండా సభను విస్తరిస్తే, వ్యక్తిగత ప్రాతినిధ్యం, అర్థవంతమైన చర్చ మరింత బలహీనపడతాయి. దక్షిణాది రాజకీయ ప్రాబల్యాన్ని శాశ్వతంగా కాపాడతామని బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ఎప్పుడూ స్పష్టమైన రాజ్యాంగ హామీ ఇవ్వలేదు. ఒకప్పుడు సమాఖ్య స్ఫూర్తి కోసం, దక్షిణాది ప్రయోజనాల కోసం పోరాడిన టీడీపీ, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు, దక్షిణాదికి ఎలాంటి రక్షణలు కోరకుండా బీజేపీ అస్పష్ట వైఖరిని సమర్థించడం విడ్డూరంగా ఉంది," అని ఆమె అన్నారు. సమాఖ్య సమతౌల్యాన్ని, దక్షిణాది ప్రాతినిధ్యాన్ని, సహకార సమాఖ్య స్ఫూర్తిని కాపాడటమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, మెరుగైన పాలన అందించిన రాష్ట్రాలను రాజకీయంగా శిక్షించే వ్యవస్థగా భారత ప్రజాస్వామ్యం మారకూడదని షర్మిల స్పష్టం చేశారు. ఈ మేరకు నారా లోకేష్ చేసిన ఓ ట్వీట్ ను ఆమె రీపోస్ట్ చేశారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) అంశంపై ఏపీ మంత్రి నారా లోకేష్, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత చిదంబరంను లక్ష్యంగా చేసుకుని పలు కీలక ప్రశ్నలు సంధించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 81 ప్రకారం 1971 జనాభా లెక్కల ఆధారంగా లోక్‌సభ సీట్ల కేటాయింపు జరిగిందని, ఆ నిబంధన 2026 తర్వాత జరిగే తొలి జనాభా గణనతో ముగియనుందని ఆయన గుర్తుచేశారు. ఈ పరిణామం దక్షిణాది రాష్ట్రాల రాజకీయ ప్రాతినిధ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు చిదంబరంను ఉద్దేశించి లోకేష్ ట్వీట్ చేశారు."డియర్ సర్... భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 81 ప్రకారం, లోక్‌సభలో రాష్ట్రాల సీట్ల కేటాయింపు 1971 జనాభా లెక్కల ఆధారంగా నిలిపివేయబడిందన్న విషయం మీకు తెలియంది కాదు. 2026 తర్వాత జరిగే మొదటి జనాభా గణనతో ఈ నిలుపుదల ముగుస్తుంది. ఆ తర్వాత నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) తప్పనిసరిగా జరుగుతుంది.దీనివల్ల దక్షిణాది రాష్ట్రాలన్నీ, ఒక్కటి కూడా మినహాయింపు లేకుండా, ఉత్తరాది రాష్ట్రాలతో పోలిస్తే పార్లమెంటులో తమ ప్రాతినిధ్యాన్ని కోల్పోతాయి. ఈ అసమతుల్యత గురించే మేము మొదటి నుంచి ఆందోళన వ్యక్తం చేస్తున్నాం. ఈ సమస్యను పరిష్కరించేందుకే ఎన్డీయే ప్రభుత్వం డీలిమిటేషన్ బిల్లును, అన్ని రాష్ట్రాలకు దామాషా ప్రకారం సీట్లు పెంచే ప్రతిపాదనను ముందుకు తెచ్చింది.

## డిప్యూటీ కలెక్టర్ వంశీమోహన్ అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి)

తనిఖీల్లో రూ.4.46 కోట్ల విలువైన 19 ఓపెన్ ప్లాట్లు, రూ.1.12 కోట్ల విలువగల 3 ఇళ్లను వనస్థలిపురం, మణికొండ, మజీద్‌కొండ ప్రాంతాల్లో.. ఇబ్రహీంపట్నం పరిధిలోని నారపల్లి వద్ద 2 ఎకరాల్లో ఫాంహౌస్ ఉన్నట్లు గుర్తించారు. శేరిలింగంపల్లి, ఇతర ప్రాంతాల్లో ఆర్డీవోగా పనిచేసిన వంశీమోహన్.. భారీగా ప్రభుత్వ భూములను సొంతం చేసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అబ్దుల్లాపూర్‌మెట్, పిగ్లీపురంలో 8 ఎకరాలు ఆక్రమించినట్లు ఆరోపణలు ఎదుర్కొన్నారు. భూములను తన మామ పేరుతో రిజిస్ట్రేషన్ చేయించి.. ఆ తర్వాత రియల్టర్‌కు ధారాదత్తం చేసినట్టు అధికారులు గుర్తించారు. ఓ రియల్టర్ నుంచి 10 ఎ÷-లాట్లు గిఫ్ట్ డీడ్ చేయించుకున్నట్టు ఏసీబీ గుర్తించింది.

## ఫ్యూచర్ సిటీ పేరుతో రియల్ వ్యాపారం

(మొదటి పేజీ తరువాయి)

. రేవంత్ ప్రభుత్వం జిమ్మిక్కు చేస్తోందని విమర్శించారు. ఫార్మా సిటీ వస్తే దానికి అనుబంధంగా కనీస సౌకర్యాలు ఎడ్యుకేషన్, హౌసింగ్ రావాలని ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. 75శాతం ఫార్మా సిటీ ఉండి... మిగతా 25శాతం మిగతావి ఉండాలని అన్నారు. కానీ..75శాతం మిగతా వ్యాపారం చేసి.. కేవలం 25శాతమే ఫార్మా వచ్చేలా చేస్తున్నారని విమర్శించారు. ఇది చట్ట ప్రకారం చెల్లదన్నారు. ఫ్యూచర్ సిటీ పేరుతో కాంగ్రెస్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తోందని మాజీ మంత్రి ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని.. ఫార్మా సిటీని రీస్టోర్ చేస్తామని స్పష్టం చేశారు. 'ఇది నా మాట కాదు.. పార్లమెంట్ చట్టం. ఫార్మా సిటీ వస్తే లక్షలాది మందికి ఉద్యోగాలు వస్తాయని మేము ప్రారంభించాం. మన దగ్గర నుంచి ఒక్క ఫార్మా కంపెనీ బయటికి వెళ్లొద్దని చేశాం. ఇప్పటికే రెండున్నరేళ్లు గడిచిపోయింది. లాస్ట్ వన్ ఇయర్ ఎలక్షన్ ఉంటుంది. రేవంత్ సర్కార్ ఏమీ చేయలేదు. భూములు పంచి పెడితే బ్యాక్ ఎండ్ ఏదో లబ్ది పొందాలని చేశారు. ఫార్మా సిటీ అభివృద్ధి చెందితే బీఆర్ఎస్‌కు పేరు వస్తుందని ఇలా చేశారు. ఉన్నది ఉన్నట్టుగా అక్కడ ఫార్మా సిటీనే వస్తుంది' అని హరీశ్ రావు స్పష్టం చేశారు.

## నీచ రాజకీయాలు జగన్‌కు అలవాటే

(మొదటి పేజీ తరువాయి)

సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. జగన్ గత ఐదేళ్ల పాలనపై, ఆయన రాజకీయ శైలిపై నిప్పులు చెరిగారు.తండ్రి చావును కూడా రాజకీయ ప్రయోజనాలకు జగన్ వాడుకోవటం బాధాకరం. 5ఏళ్లు సీఎంగా ఉండి తండ్రి, బాబాయ్ హత్యపై అనుమానాలు ఎందుకు నివృత్తి చేయలేదు. అధికాకంలో ఉన్నప్పుడు అహంకారంతో వ్యవహరించి, ఇప్పుడు అధికారం పోయేసరికి ప్రజల్లో సానుభూతి కోసం 'బీద ఏడుపులు' ఏడవడం జగన్‌కే చెల్లిందన్నారు. ప్రజల్లో సానుభూతి పొందే ఆలోచనలు విరమించుకుని, రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యమైతే జగన్ కే మంచిది. జగన్ పరిపాలన, అరాచకాలను అసహ్యించుకునే.. 2024 ఎన్నికల్లో ప్రజలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పారు. చంద్రబాబు నిర్ణయాలు నేటి తరంతో పాటు భవిష్యత్తు తరాలకూ ఉపయోగపడేలా ఉంటాయి. మూడు రాజధానులంటూ ప్రజల్లో తిరస్కరణకు గురయ్యారు.. ఇప్పుడు అమరావతి అభివృద్ధి చూసి ఓర్వలేక మావిగన్ అంటూ వితండవాదం చేస్తున్నారు. రాష్ట్రానికి, రాష్ట్రప్రజలకూ నష్టం చేసే నిలకడలేని జగన్ మాటలను ఎవరూ విశ్వసించరని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. అమరావతి నిర్మాణంతో జగన్ తట్టుకోలేక పోతున్నారని మండిపడ్డారు.

## ఆస్కార్ స్థాయి నటుడు జగన్

(మొదటి పేజీ తరువాయి)



అమరావతి,మే22: మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అద్భుత నటుడని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. సినిమాల్లో నటిస్తే జగన్‌కు కచ్చితంగా ఆస్కార్ అవార్డ్ వస్తుందని ఎద్దేవా చేశారు. ఆస్తి కోసం సొంత తల్లి, చెల్లిని బయటకు గెంటేశారని.. ఇంకో చెల్లి తండ్రిని చంపి అన్యాయం చేశారంటూ మంత్రి ఆరోపించారు. సొంత జిల్లా ప్రజలను మోసం చేశారని.. సొంత బాబాయిని లేపేసి నెపం టీడీపీపై నెట్టారని మండిపడ్డారు. వైఎస్ఆర్ కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలు, నేతలతో లోకేశ్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. వైఎస్ వివేకాది గుండెపోటు కాదని.. గొడ్డలి పోటు అంటూ ఆరోపణలు గుప్పించారు. గతంలో జగన్ కోడికత్తి, గులకరాయి డ్రామాలు చూశామని.. మొన్న కడపలోనూ అలాంటి కుట్రే జరిగిందన్నారు. మతాల మధ్య చిచ్చుపెట్టాలని చూశారని.. తప్పు చేసిన ఎవరినీ వదిలిపెట్టేది లేదని మంత్రి లోకేశ్ హెచ్చరించారు. రప్పా, రప్పా అంటే భయపడేవారు ఎవరూ లేరని.. మీ నాయకుడిని, వారి తండ్రినీ చూశామని వైసీపీ కార్యకర్తలకు చురకలు అంటించారు. ప్పా, రప్పాకు ఎండ్ కార్డ్ వేసే బాధ్యత తనదంటూ మంత్రి లోకేశ్ తేల్చి చెప్పారు. రెడ్ బుక్ అంటేనే భయపడుతున్నారని.. చివరకు ఎర్ర కారు చూసినా బెదిరిపోతున్నారని వైసీపీ నేతలపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. జగన్ రెడ్డి వారంలో ఒక రోజు మాత్రమే ఏపీలో ఉంటున్నారని.. మూడు రోజులు బెంగళూరులో, మరో మూడు రోజులు హైదరాబాద్‌లో ఉంటున్నారని లోకేశ్ తెలిపారు. జగన్‌కు సీసీడీ (క్రెడిట్ చోరీ డిజార్డర్) వ్యాధి ఉందని.. వైసీపీ కుట్రలపై అందరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. సందర్భంగా గండికోట నిర్వాసితులకు న్యాయం చేస్తామని మంత్రి లోకేశ్ హామీ ఇచ్చారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దుతామని భరోసా ఇచ్చారు. రాబోయే రోజుల్లో జమ్మలమడుగుకు అనేక పరిశ్రమలు వస్తాయని తెలిపారు. రాయలసీమ స్టీల్ ఎ÷-లాంట్‌ను 2029 నాటికి పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. కష్టకాలంలో పసుపుజెండాకు అండగా నిలబడిన వ్యక్తి భూపేశ్ రెడ్డి అని మంత్రి ప్రశంసించారు. ఆయనకు మాటలు తక్కువ.. చేతలు ఎక్కువని కొనియాడారు. జమ్మలమడుగు జోష్ అదిరిపోయిందని.. గండికోటను, టీడీపీని ఎవరూ టచ్ చేయలేరని మంత్రి లోకేశ్ తేల్చి చెప్పారు.

# ఫ్యూచర్ సిటీ ప్రపంచం పెట్టుబడులకు స్వర్గధామం

## ప్రజా పాలనలో అభివృద్ధి, సంక్షేమం జోడెడ్లలా ముందుకు సాగుతాయి

## రెండేళ్ల లో రంగారెడ్డి జిల్లాలో అభివృద్ధి పరుగులు తీసింది. పట్నం మహేందర్ రెడ్డి

## ఫ్యూచర్ సిటీ ప్రపంచం పెట్టుబడులకు స్వర్గధామం నిలుస్తుంది





**ఇబ్రహీంపట్నం ప్రభాత సూర్య ప్రతినిధి : మే 22:** ప్రజా పాలన లో అభివృద్ధి, సంక్షేమం జోడెడ్లలా ముందుకు సాగుతాయని శాసన మండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులందరికీ అమలు చేయడమే కాక ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం దోహదపడుతుందని ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ ఆవరణలో నిర్వహించిన జిల్లా స్థాయి కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిభిరం ప్రారంభించి, ప్రజలతో కలిసి బీపీ చెక్ చేసుకున్నారు. జిల్లా స్థాయి కార్యక్రమాన్ని రాష్ట్ర గీతాన్ని అలపనతో ప్రారంభించి, గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి సందేశాన్ని చదివి వినిపించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని, ప్రజా సమస్యలే పరిష్కారంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. రెండేళ్ల కాలంలో రంగారెడ్డి జిల్లాలో అభివృద్ధి, సంక్షేమం జోడెడ్లలా పరుగులు తీసాయని అన్నారు. పది కార్యక్రమాల అమలులో భాగంగా జిల్లాలో 2 లక్షల 97000 మంది రైతులకు 722 కోట్ల రైతు భరోసా అందించడం జరిగిందని, రైతు బీమా పథకం కింద జిల్లాలో 735 మంది రైతు కుటుంబాలకు 367 కోట్ల ఆర్థిక సాయం అందించినట్లు వివరించారు. జిల్లాలో ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్ల చొప్పున పట్టణ ప్రాంతాలను మినహాయిస్తే జిల్లాలో 16,0 50 ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యాయని వీటికి 22 కోట్ల నిధులు విడుదల చేసినట్లు వెల్లడించారు. జిల్లాలో మూడు లక్షల 52000 మంది లబ్ధి చేకూరేలా లక్ష ఆరువేల కొత్త రేషన్ కార్డులు అందించినట్లు తెలిపారు. జిల్లాలో 1,91,000 మంది లబ్ధిదారులకు ఆసరా పింఛన్లను అందిస్తున్నామని 293 వేల మంది పేద మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశామని ఆయన అన్నారు. జిల్లాలో మహిళల ఉచిత ప్రయాణంలో భాగంగా 203 కోట్ల టికెట్లను మహిళలకు అందించి ఉచిత ప్రయాణాలను కల్పించడం ద్వారా ప్రభుత్వం 977 కోట్ల ఆర్థిక భారాన్ని మోస్తుందని తెలిపారు. ఫ్యూచర్ సిటీపై లేనిపోని ఆరోపణలు తగవని, రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రం తో పాటు ప్రపంచం పటంలో ఫ్యూచర్ సిటీ పెట్టుబడులకు స్వర్గధామం ఉంటుందని అన్నారు. ఇలా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా పాలన రాష్ట్రాన్ని అన్ని రంగాలు ముందుకు తీసుకుపోతుందని మహేందర్ రెడ్డి స్పష్టం చేశారు. ంతకు ముందు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ మార్చి 6న ప్రారంభమైన ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమాలను, సాధించిన విజయాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.




ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయడం జరుగుతుందని తెలిపారు. 99 రోజులపాటు పది అంశాలపై ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు గ్రామ, మండల, నియోజకవర్గ మరియు జిల్లా స్థాయి సమీక్ష సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు. రెండు పడక గదుల ఇండ్లను అర్హత మేరకు లబ్ధిదారులకు లాటరీ పద్ధతిన పారదర్శకంగా కేటాయించడం జరుగుతుందని తెలిపారు. గృహజ్యోతి పథకంలో అర్హులైన లబ్ధిదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని, ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా స్వయం సహాయక సంఘాల సభ్యులు ఆర్థికంగా ఎదిగేందుకు వివిధ వ్యాపార రంగాలలో రుణ సదుపాయం కల్పించి ప్రోత్సహించడం జరుగుతుందని, అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందించి చౌక ధరల దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, అర్హులైన వారు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా రైతు భరోసా, రైతు బీమా పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడం జరుగుతుందని, వ్యవసాయ సాగు ఉత్పత్తులకు మద్దతు ధర నిర్ణయించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి కొనుగోలు చేయడం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. సన్న రకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ అదనంగా రైతులకు అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా స్థాయి సమావేశంలో జిల్లాలోని వివిధ శాఖల జిల్లా అధికారులు వారి శాఖలకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. TUFIDC ఛైర్మన్ చల్లా నరసింహారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రతి ప్రయోజనం ప్రజలకు లబ్ది చేకూరే విధంగా అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశం పెట్టి అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు చేరే విధంగా జిల్లాలోని అన్నీ శాఖలు సమన్వయంతో పని చేసి రంగారెడ్డి జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు. జిల్లా స్థాయి సమావేశంలో పాల్గొన్న శాసన సభ్యులు అందరూ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల ప్రయోజనలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించాలనే ధృఢ సంకల్పంతో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేయడం జరుగుతుందని, అట్టి ప్రయోజనలు ప్రజలుకు చేరువయ్యేలా అధికారులు ప్రజాప్రతినిధులు సమిష్టిగా పని చేయాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి సంఘాలకు బ్యాంకు రుణాల చెక్కులను అందించారు. కళ్యాణ లక్ష్మి షాదీ, ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అలాగే ట్రాన్స్ జెండర్లకు ఆర్థిక సహాయం చెక్కులను పంపిణీ చేశారు. ఈ సమావేశంలో శాసన సభ్యులు కాలే యాదయ్య, అరికెపూడి గాంధీ, ప్రకాష్ గౌడ్, వీర్లపల్లి శంకర్, కసిరెడ్డి నారాయణ రెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి, వివిధ కార్పోరేషన్ ల చైర్మన్ లు మల్ రెడ్డి రాంరెడ్డి, జ్ఞానేశ్వర్, జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్లు చంద్రా రెడ్డి, కిరణ్మయి, జిల్లా అధికారులు, సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పిఏసిఎస్ ఛైర్మెన్ పదవికి అవకాశం కల్పించాలి

## మాజీ డీసీసీ కార్యదర్శి ఏపూరి సతీష్



**సంస్థాన్ నారాయణపురం, మే 22(ప్రభాత సూర్య):** తెలంగాణ ప్రభుత్వం త్వరలో భర్తీ చేయబోయే పిఏసిఎస్ ఛైర్మెన్ ల నామినేటెడ్ పదవులలో నారాయణపురం సొసైటి చైర్మన్ పదవికి అవకాశం కల్పించా లని మాజీ డీసీసీ కార్యదర్శి ఏపూరి సతీష్ కోరారు. కాంగ్రెస్ పార్టీ లో1992 నుండి పార్టీ కుటుంబ సభ్యునిగా,క్రీయాశీల కార్యకర్త గా,బూత్ అధ్యక్షులుగా, యూత్ కాంగ్రెస్ నాయకుడిగా పనిచేయడం జరిగింది. గ్రామస్థాయిలో, మండల స్థాయిలో పార్టీ అభిరుద్ధికి కృషి చేయాడం తో 2013 లో పిఏసిఎస్ ఎన్నికల్లో 3వార్డ్ డైరెక్టర్ గా గెలిచి వైస్ చైర్మన్ గా ఎన్నిక కావడం జరిగింది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో లేనప్పటికి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కీ నమ్మిన బంటుగా ఉంటూ 24 గంటలు మండల ప్రజలకు, రైతంగానికి అందుబాటులో ఉంటూ మండల సీనియర్ నాయకులను కలుపుకుని అప్పటి కెసిఆర్ ప్రభుత్వం పై రైతాంగా సమస్యలపై, ముఖ్యంగా మండల లో కరువు కాటకాల వల్ల, సాగు జాలాల సమస్య,రాచకొండ భూ సమస్య, రైతుల పక్షాన తహసీల్దార్ జిల్లా కలెక్టరెట్ కార్యాలయాల ముందు పీకేటింగ్, ధర్నాలు, నిరసనలు చేయడం జరిగింది. 2013 - 2020 వరకు పదవికాలంలో సొసైటీ నుండి రైతులను ఆర్థికభిరుద్ధికి దీర్ఘ కలికా రుణాలు ఇప్పించి కోళ్ల ఫామ్ నిర్మించడం , స్వల్ప కలికా పంట రుణాలు ఎక్కువ మొత్తంలో ఇప్పించడం, చిరు వ్యాపారులకు రుణాలు ఇప్పించడం, విత్తనాలు,ఎరువుల కొరత, యూరియా కొరత లేకుండా చూడటం జరిగింది. ధాన్యం కొనుగోలు లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా మార్కెట్ సౌకర్యం కల్పించడం జరిగింది. ఒక రైతుగా నిత్యం ప్రజలకు , రైతులకు సేవకు గుర్తింపుగా రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ కోదండ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా కిసాన్ కమిటీ ఉపాధ్యక్షులు నియమించగా మరింత ఉత్సహంతో మండల స్థాయిలో నే కాకా జిల్లా స్థాయిలో రైతులకు సేవలు అందించడం జరిగింది. నా నిజాయితీ పనితీరు,కృషి పట్టుదల, పోరాటలను గుర్తించి నామీద నమ్మకంతో డీసీసీ, టీపీసీసీ నాయకత్వలు కలిసి మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా నియమించడం జరిగింది. మండల లో 31గ్రామాలలో బూత్ స్థాయిలో పార్టీ ని బలోపేతం చేస్తూ మండల నాయకులను ఐక్యం చేసి అన్నిశాఖ లలో కమిటీలు వేయడం వారికీ ఏ సమస్య వచ్చిన అందుబాటులో ఉంటూ అధికారులతో పనిచేయించడం జరిగింది. సర్పంచ్, ఎంపీటీసీ, ఎమ్మెల్యే,ఎంపీ ఎన్నికలో పార్టీ అభ్యర్థులు గెలుపుకోసం పనిచేయడం జరిగింది. గత 35 సంవత్సరాలుగా పార్టీ కీ పనిచేస్తున్న బీసీ బిడ్డ గా ముఖ్యంగా రైతు బిడ్డ గా నాపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆశీస్సులు ఉన్నాయని . రైతులను, సొసైటిని మరింత ఆర్థికభిరుద్ది కీ కృషి చేస్తానని తెలిపారు.

# పాముకాటుతో బాలుడు మృతి



**ప్రభాత సూర్య నర్సాపూర్ మే 22:** పాముకాటుతో ఓ బాలుడు మృతి చెందిన సంఘటన మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం ఎల్లాపూర్ గ్రామంలో గురువారం రాత్రి చోటుచేసుకుంది ఎస్సై రంజిత్ కుమార్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కౌడిపల్లి మండలం సలాబత్పూర్ గ్రామానికి చెందిన నునావత్ రాజు అతని భార్య జ్యోతి వేసవి సెలవులు ఉండడంతో ఇద్దరు కుమారులు మహేష్, రాకేష్ నర్సాపూర్ మండలం ఎల్లాపూర్ గ్రామంలోని శరత్ రెడ్డి వ్యవసాయ భూమిలో మామిడి తోటలో పనిచేయడానికి వచ్చారు దానికి ఆ తోటలో ఉండడానికి వారికి ఒక రూమ్ ఇవ్వగా అక్కడే ఉంటూ పని చేసుకుంటున్నారు. రోజు మాదిరిగానే గురువారం నాడు కుటుంబ సభ్యులు భోజనం అనంతరం రూమ్ బయట తోటలో పడుకున్నారు నిద్రిస్తున్న క్రమంలో మధ్య రాత్రి ఒంటిగంట నర సమయంలో రాజు పెద్దకొడుకు నునావత్ మహేష్ నిద్రలో నుంచి లేచి తన కాలుపై ఏదో కరిచిందని ఏడుస్తూ తెలిపాడు గుర్తుతెలియని విషపూరితమైన పాముకాటు కనిపించడంతో వెంటనే సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అక్కడి డ్యూటీ డాక్టర్ పరిశీలించి మహేష్ అప్పటికే చనిపోయినట్లు నిర్ధారించారు గుర్తుతెలియని విషపూరితమైన పాముకాటు వేయడంతోనే తన కుమారుడు మృతి చెందాడని తండ్రి ఫిర్యాదులో పేర్కొన్నాడు.

# జలంధర్ రెడ్డి మృతదేహానికి నివాళులు అర్పించినఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**ప్రభాత సూర్య మాడుగుల పల్లి (మే 22)ప్రతినిధి :** మాడ్గులపల్లి మండలం ఇస్కబావి గూడెం గ్రామానికి చెందిన మంచికంటి జలందర్ రెడ్డి స్వర్గస్తులయ్యారు అని తెలుసుకొని శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి .వారి స్వగ్రామానికి వెళ్లి వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిట వరం

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కరెంటోతు శ్రీనివాస్ నాయక్

**సంస్థాన్ నారాయణపురం, మే 22(ప్రభాత సూర్య ):** కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు శాసనసభ్యుల సిఫారసుతో మండలానికి మంజూరు అయిన



రూపాయలు 80 లక్షలు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కరెంటోతు శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు బడుగు బలహీన వర్గాలకు ఆరోగ్యపరంగా వైద్య పరంగా ఎంతో ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం అనేక సామాజిక సంక్షేమ పథకాలను తీసుకొచ్చి తెలంగాణ ప్రజలకు ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి నియంతృత్వంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు పంపిణీ చేయడం జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో కరంటొతు శ్రీనివాస్ నాయక్,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మందుగుల బాలకృష్ణ, కరెంటోతు బిక్షపతి నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కురుమిద్ద గోపాలు,చుక్క స్వామి, బాలగోని మల్లేష్ గౌడ్,ఈద శంకరయ్య,పానుగోతు బాలునాయక్, వద్య్య శంకర్ నాయక్, సరిపల్లి సత్యనారాయణ,సిరి పంగి బాలకృష్ణ,కురుమిద్ద అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# బేక్రిరీ యజమానిపై చర్యలు తీసుకోవాలి ........




ఆలేరు మే 22.ఆలేరు పట్టణానికి చెందిన సముద్రాల కల్పన శ్రీధర్ నిర్వహిస్తున్నటువంటి ఖంని బేకరి లో ఈరోజు మధ్యాహ్నం తినుబండారాలు చేకోడీలు కొనుగోలు చేయగా అవి తిన్న చిన్నపిల్లలు వాంతులు చేసుకొని అస్వస్థతకు గురి కాగా బేకరీ యజమానిని ముక్కపట్టిన వాసన వస్తున్నవి ఎలా అమ్ముతున్నారు అని అడగగా వారు నిర్లక్షంగా మాట్లాడుతూ మాకేం సంబంధం మీ పిల్లలకు వాంతులు ఐతే మేమేము చెయ్యాలి ఎమ్ చేసుకుంటావో చేసుకో అని నిర్లక్షంగా మాట్లాడిన బేకరీ యాజమాన్యంపై స్థానిక పోలీస్ స్టేషన్ లో, ఫుడ్ సేఫ్టీ అధికారులకు పిర్యాదు చేయడం జరిగింది...



# బాలికలకు ఉచిత హెల్త్ స్క్రీనింగ్ క్యాంప్..



**ప్రభాత సూర్య చండూర్:** కౌమార బాలికలకు ఉచిత హెల్త్ స్క్రీనింగ్ క్యాంప్...తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపడుతున్న "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" 99 రోజుల స్థానిక PR గెస్ట్ హౌస్ నందు మెప్మా అద్వర్యంలో "కౌమార బాలికలు(15 నుండి 18 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికలు)" హెల్త్ స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చండూర్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ డా. కోడి శ్రీనివాసులు మున్సిపల్ కమీషనర్ ఎల్. మల్లేశం , వైస్ చైర్ పర్సన్ భూతరాజు దశరథ కౌన్సిల్ సభ్యులు తెలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్, బుషిపాక వాసు, కొన్రెడ్డి మధు, కటకం రమేష్ డా. రాజు డా. జెస్సి మెప్మా ౹వీజ ఎన్. సరిత ొాచీవీ, ఆశా వర్కర్లు మరియు ౹ాలు తదితరులు పాల్గొన్నారు.

# పాదయాత్ర జయప్రదం చేయండి

## సిపిఎం మండల కార్యదర్శి రవినాయక్



**మిర్యాలగూడ మే 22:-( ప్రభాత సూర్య) :** మిర్యాలగూడ మండలం బోటియానాయక్ తండా నుండి గూడూరు వరకు ఉన్నటువంటి ఆర్ అండ్ బి రోడ్డు మొత్తం కూడా శిథిలావస్థలో ఉండి బోటియానాయక్ తండవాసులు ప్రయాణం చేయాలంటే అనేక రకాలు ఇబ్బంది చదువుకునే పరిస్థితి ఏర్పడతున్నది. నిత్యం అక్కడి నుండి రకరకాల పనుల కోసం మిర్యాలగూడ వచ్చేవాళ్ళు తీవ్రమైనటువంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గర్భిణీలు, ఆటో వాళ్ళు, రైతాంగం, విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని తక్షణమే రోడ్డు నిర్మాణం చేపట్టాలని బోటియా నాయక్ తండా నుండి ఆర్డిఓ కార్యాలయం వరకు రేపు చేపట్టబోయే పాదయాత్రకు సంఘీభావంగా మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పాదయాత్రలో పాల్గొంటారు పాదయాత్ర జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి రవినాయక్ కోరారు.

# సెంట్రింగ్ కార్మికులను ఆదుకోవాలి: మైలార్ దేవ్ పల్లి జోన్ కాంట్రాక్టర్ల డిమాండ్






**గండిపేట్. : సూర్య ప్రతినిధి:** పెరుగుతున్న ఖర్చులు, గిట్టుబాటు కాని ధరలు, మరియు ప్రాణ సంకటంగా మారిన పని పరిస్థితుల నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే స్పందించి సెంట్రింగ్ కార్మికులను ఆదుకోవాలని మైలార్ దేవ్ పల్లి జోన్ సెంట్రింగ్ కాంట్రాక్టర్లు డిమాండ్ చేశారు. తాపీ మేస్త్రీలకు అటావో -- సెంట్రింగ్ మేస్త్రీలకు బచావో అనే నినాదంతో శుక్రవారం వారు భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. గత వారం రోజులుగా సెంట్రింగ్ పనులను బంద్ చేస్తూ నిరసనలు కొనసాగిస్తున్న కాంట్రాక్టర్లు, సెంట్రల్ కమిటీ పిలుపు మేరకు ఇందిరా పార్క్‌లో జరుగుతున్న రిలే నిరాహార దీక్షకు భారీగా తరలివెళ్లారు. ఇందులో భాగంగా దుర్గా కన్వెన్షన్ నుంచి ఆరాంఘర్ వరకు నిర్వహించిన భారీ బైక్ ర్యాలీ స్థానికంగా అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ ఆందోళన కార్యక్రమానికి మైలార్ దేవ్ పల్లి జోన్ అధ్యక్షుడు అడికే మల్లేష్, ముఖ్య సలహాదారు వేముల వెంకటేష్ నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రాణాలను పణంగా పెట్టి అత్యంత ప్రమాదకరమైన పరిస్థితుల్లో సెంట్రింగ్ పనులు చేస్తున్న కార్మికులకు ప్రభుత్వం తగిన రక్షణ కల్పించాలి. మార్కెట్‌లో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా సెంట్రింగ్ పనుల రేట్లను పెంచడంతో పాటు, కార్మికులకు ఆర్థిక చేయూత అందించాలన్నారు.ఈ భారీ నిరసన కార్యక్రమంలో జోన్ సలహాదారులు ఎం. దర్శన్, గద్దె యాదగిరి నేత, ఉపాధ్యక్షుడు శామర్తి శంకరయ్య, ప్రధాన కార్యదర్శి పి. అశోక్, కోషాధికారి ఎస్. బాల్‌రాజ్, సంయుక్త కార్యదర్శులు ఎం. దేవప్ప, సింహాద్రి, జి. రమేష్, ఎం. రమేష్, రామకృష్ణ మరియు పెద్ద సంఖ్యలో సెంట్రింగ్ కార్మికులు పాల్గొన్నారు.

# క్రీడాకారులను ప్రోత్సహించడమే నూకల చారిటబుల్ ట్రస్ట్ ఉద్దేశం: నూకల వేణుగోపాల్ రెడ్డి





**మిర్యాలగూడ మే 22:- (ప్రభాత సూర్య):** మిర్యాలగూడ పట్టణం ప్రభుత్వ జూనియర్ కాలేజ్ మైదానంలో నూకల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జిపిఎల్ సీజన్ 2 క్రికెట్ టోర్నమెంట్ ని నూకల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. గత సంవత్సరం ఎన్విఆర్ యూత్, బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో జిపి ఎల్ సీజన్ 1 ను ఘనంగా నిర్వహించారు. ఈ సంవత్సరం కూడ యువతను ప్రోత్సహిస్తూ జిపిఎల్ 2 ను నిర్వహిస్తున్నారు. ముఖ్య అతిథి నూకల వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఎన్విఆర్ యూత్, బిఎల్ఆర్ బ్రదర్స్ యువతకు క్రీడా ప్రోత్సాహంతోపాటు యువతను సన్మార్గంలో నడిపించడానికి టోర్నమెంట్, జూనియర్ కాలేజీ గ్రౌండ్ లో పిల్లలకు ఉదయం ఉచిత సమ్మర్ వాలీబాల్, హ్యాండ్ బాల్ కోచింగ్, చిన్నపిల్లలకు ఫిజికల్ ఫిట్నెస్ గేమ్స్ ఆడిపిస్తూ ప్రతి ఒక్కరికి ఒక గుడ్డు, పౌష్టిక ఆహారం, ఫ్రూట్స్ ఇస్తున్నామన్నారు. సాంకేతిక యుగంలో పిల్లలకు ఫిజికల్ ఫిట్నెస్ తో పాటు హార్మోన్ ఇన్ బ్యాలెన్స్ ఉంటున్నదన్నారు. క్రీడాప్రోత్సాహం అవసరం, మానసిక ధైర్యానికి దేహ దారుడ్యానికి భవిష్యత్తులో వారి జీవితంలో ఎటువంటి కష్టాలు మానసిక ఒత్తిడిలను తట్టుకొని సమాజంలో నిలబడటా నికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగ పడతా యని తెలిపారు. నూకల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిపిఎల్ టు క్రికెట్ టోర్నమెంట్ నియోజకవర్గంలో ఎంతో మంది క్రీడాకారుల ప్రతిభని వెలికితీస్తూ రాష్ట్ర జాతీయ స్థాయికి ఎదిగే విధంగా టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా మున్ముందు జిల్లా, రాష్ట్ర స్థాయి క్రీడ, వివిధ రంగాలలో పోటీలు నిర్వహించి ఇక్కడి నుండి జాతీయస్థాయి పోటీలలో పాల్గొనే విధంగా తయారు చేయటమే చారిటబుల్ ట్రస్ట్ ముఖ్య ఉద్దేశం రాష్ట్ర, జాతీయ స్థాయిలో పాల్గొనే క్రీడాకారులకు ట్రస్టు ఎప్పుడు వెన్ను తట్టి ప్రోత్సహిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, ఆరో వార్డు కౌన్సిలర్ ఆడోత్అశోక్, నాయక్ ఫిజికల్ డైరెక్టర్ కన్నెబోయిన వెంకటేశ్వర్లు యాదవ్3, కాంగ్రెస్ నాయకులు తిరుపతిరెడ్డి, ఐదో వార్డ్ కాంగ్రెస్ ఇన్చార్జి జవహర్ నాయక్ ఆర్గనైజర్ గడగోజు అశోకచారి లక్ష్మణ్, మహేష్, నాగరాజు, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి నాగు నాయక్, బిఎల్ఆర్ బ్రదర్స్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఎస్ ఐ ఆర్ మ్యాపింగ్ పూర్తి చేసేందుకు ఇంటింటికి తిరిగి సమాచారం సేకరించాలి





**ఆర్డిఓ ఎస్. రమణారెడ్డి మిర్యాలగూడ , మే 22:- (ప్రభాత సూర్య) :** మిర్యాలగూడలో ఓటర్ జాబితా ప్రత్యేక విస్తృత సవరణ (ఎస్ఐఆర్)లో భాగంగా ప్రస్తుతం మిర్యాలగూడలో జరుగుతున్న మ్యాపింగ్ పూర్తి చేసేందుకు ఇంటింటికి తిరిగి సమాచారం సేకరించాలని ఆర్డిఓ ఎస్. రమణారెడ్డి కోరారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎస్ఐఆర్ సర్వే సూపర్ వైజర్లు, బూత్ లెవెల్ ఆఫీసర్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓటర్ జాబితాలో 2002 జాబితా పోల్చాలని అందులో పేరు లేని వారు, తప్పుగా ఉన్న వారు ఫారం -8 ద్వారా సరి చేసుకోవాలని అవగాహన కల్పించాలని ఆయన కోరారు. డివిజన్ లో ని మిర్యాలగూడ పట్టణంలోనే మ్యాపింగ్ శాతం తక్కువగా ఉందని వందకు వంద శాతం పెంచేందుకు కృషి చేయాలని కోరారు. సూపర్ వైజర్లు ఎన్యూమరేటర్లను పర్యవేక్షణ చేస్తు అర్థం కాకుంటే వివరించాలని కోరారు. సమావేశంలో మునిసిపల్ కమీషనర్ జి.శ్రీనివాస్, తహసీల్దార్ పి.శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ ఎన్నికలు ఆర్.ప్రవీణ్ కుమార్, ఐసీడిఎస్ సూపర్ వైజర్ కె.నాగమణి పాల్గొన్నారు.

# రవీంద్రభారతిలో రాష్ట్ర స్థాయి ఎక్సలెన్సీ అవార్డును ఉపాధ్యాయుడు వీరశేఖర్ కు అందజేసిన మాజీ గవర్నర్ దత్తాత్రేయ, మాజీ చీఫ్ సెక్రటరీ వెంకటేశ్వర్లు



**మిర్యాలగూడ , మే 22:-( ప్రభాత సూర్య) :** నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం వెంకటాద్రి పాలెం గ్రామంలో సామాన్య నిరుపేద కుటుంబంలో జన్మించిన మచ్చలకూరి వీరశేఖర్ ఉస్మానియా యూనివర్సిటీలో ఎకనామిక్స్, సోషియాలజీలో రెండు పోస్ట్ గ్రాడ్యుయేషన్లు పూర్తి చేసి వేములపల్లి మండలం సల్కనూర్ గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ ఉషోదయపు పల్లె ప్రకృతి అనే సంస్థ స్థాపించి ఆరోగ్యం వ్యాయామంపై చైతన్యం కలిగిస్తున్నారు. గ్రామంలోని తన స్నేహితుల ద్వారా పల్లె అందాలు వీక్షిస్తూ వ్యాయామం డాన్స్ యోగ జీవన నియమాలు పాటించే విధంగా అవగాహన కల్పిస్తున్నారు ప్రతి ఉదయం జరిగే కార్యక్రమాన్ని సోషల్ మీడియా ద్వారా అనేక గ్రామాలలో యువత వీక్షించి ప్రేరణ పొంది ఆరోగ్య భారత నిర్మాణంలో నేటి యువత భాగస్వాములు అవుతున్నారన్నారు ఉపాధ్యాయులు వీరశేఖర్ ప్రారంభించిన కార్యక్రమం చుట్టుపక్కల గ్రామాలలో విస్తరించి కొన్ని శాఖలుగా ఏర్పడిందన్నారు. గ్రామాలలో జరుగుతున్న ఉషోదయం పల్లె ప్రకృతి కార్యక్రమాన్ని సోషల్ మీడియా ద్వారా వీక్షించిన ఫౌండేషన్ సభ్యులు ఆరోగ్యం యోగవైపు గ్రామ యువతకు శిక్షణ ఇస్తున్న ఉపాధ్యాయులు వీరశేఖర్ కు మాజీ గవర్నర్ దత్తాత్రేయ రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్రస్థాయి ఎక్సలెన్స్ అవార్డు తో సత్కరించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ ప్రవీణ్ కుమార్, హిమాచల్ ప్రదేశ్ మాజీ గవర్నర్ దత్తాత్రేయ, త్రిపుర మాజీ చీఫ్ సెక్రటరీ వెంకటేశ్వర్లు, సినీ దర్శకులు గాయకులు మను, సినీ నటులు కవిత, సర్కిల్ ఇన్స్పెక్టర్ సైదులు గౌడ్. ఏడుకొండలు, జర్నలిస్ట్ షేక్ ఆరిఫ్. ఉపాధ్యాయులు నీలం శేఖర్. సత్తయ్య, మచ్చ వెంకటేశ్వర్లు, సైదా హుస్సేన్, గోవర్ధన్ చారి. జేఎల్ఎం రాగ్యనాయక్, వ్యాయామ నిపుణులు రాఘవ. మాజీ సర్పంచ్ అశోక్ రెడ్డి, తెలంగాణ మీసేవ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రమావత్ రాజా, వెంకటాద్రిపాలెం గ్రామ యువత హేమంత్ నాగభూషణం పాల్గొన్నారు. వెంకటాద్రిపాలెం గ్రామ ప్రజలు యువత రాజకీయ నాయకులు తమ గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు శేఖర్ కు రవీంద్రభారతిలో రాష్ట్రస్థాయి ఎక్సలెన్స్ అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గ్రామంలో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# పీఏసీఎస్ చైర్మన్ పదవి లంబాడిలకు కేటాయించాలి

## గిరిజన రాష్ట్ర నాయకులు నేనావత్ జలంధర్ నాయక్

**సంస్థాన్ నారాయణపూరశీ, మే 22(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూరశీ మండల కేంద్రంలో పత్రిక సమావేశంలో గిరిజన రాష్ట్ర నాయకులు నేనావత్ జలంధర్ నాయక్ మాట్లాడుతు నారాయణపురం మండలం లో వెనుక బడిన గిరిజన లంబాడి జనాభా ఎక్కువ ఉంది కనుక లంబాడి వాళ్ళకి చైర్మన్ పదవి ఇవ్వలి.పీఏసీఎస్ అధ్యక్ష పదవులకు గతంలో ప్రత్యక్ష ఎన్నిక ద్వారా చైర్మన్ ఎన్నుకునేవారు.ప్రస్తుతం పదవులను నామినేటెడ్ పద్ధతిలో భర్తీ చేయనున్నారు. గతంలో ఐదేళ్ల పదవీ కాలంతో చైర్మన్,పాలకవర్గం పదవుల్లో కొనసాగేవారు.ప్రస్తుతం నామినేట్ పద్ధతిలో చైర్మన్ ఎంపిక జరుగుతుంది మునుగోడు నియోజకవర్గ పరిధిలో నారాయణపురం పీఏసీఎస్ పలువురు కాంగ్రెస్ నాయకులు ఆయా పదవులను ఆశిస్తున్నారు.ఈ నెలాఖరు లో పదవులు భర్తీ అయ్యే అవకాశం ఉండటంతో లంబాడి నాయకుల పేర్లను పరిశీలించాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అభ్యర్థిస్తునాను.



# వ్యవసాయ కార్మికుల పిల్లలకు విద్య, వైద్యం ఉచితంగా అందించాలి

## వ్యకాస రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య




**మిర్యాలగూడ, మే 22:-( ప్రభాత సూర్య):**సంపదను సృష్టిస్తూ దేశానికి అన్నం పెడుతున్న వ్యవసాయ కార్మికులకు కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వం విద్యా, వైద్యం ఉచితంగా అందించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం వ్యవసాయ కార్మిక సంఘం మండల మహాసభ ఇంద్రపల్లి మారయ్య అధ్యక్షతన మండల కేంద్రంలో జరిగింది. మహాసభలో ముఖ్య అతిథి ఐలయ్య మాట్లాడుతూ రెక్కల కష్టం చేసి సంపదను సృష్టిస్తున్న వ్యవసాయ కార్మికుల జీవనం దుర్భరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు దాటిన వ్యవసాయ కార్మికులకు తినటానికి తిండి, ఉండటానికి ఇల్లు, కట్టుకోవటానికి బట్ట కరువైందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ కార్మికుల సంక్షేమానికి సమగ్ర కేంద్ర శాసన చట్టం చేయాలనిఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఏడాదికి 12వేల రూపాయలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద ఇస్తామని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చి 23 నెలలు అవుతున్న ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయలేదని ఆరోపించారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాల్సిన ప్రభుత్వం కేవలం కాంగ్రెస్ కార్యకర్తలకే ఇండ్లు మంజూరు చేయటం సిగ్గుచేటు వ్యవసాయ కార్మికులకు ఉచితంగా విద్య, వైద్యం అందించాలన్నారు. వ్యవసాయ కార్మికులు సంపాదించే సంపాదనలో 90 శాతం విద్య, వైద్యానికి ఖర్చు చేస్తున్నామని ప్రభుత్వం చెబుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సౌకర్యాలు మెరుగుపడలేదని50 సంవత్సరాలు నిండిన వ్యవసాయ కార్మికులకు నెలకు 7500 పింఛన్ మంజూరు చేయాలని వ్యవసాయ రంగంలో యాంత్రికరణ వచ్చిన వ్యవసాయతర కార్మికుల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నందున వారికి ఉపాధి కల్పించాలన్నారు. అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రోజురోజుకు చట్టాన్ని నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. పెండింగ్ లో ఉన్న ఉపాధి కూలీల వేతనాలు వెంటనే విడుదల చేయాలన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ లకు పెండింగ్ ఉన్న వేతనాలు విడుదల చేయాలని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా సిబ్బంది వ్యవసాయ కార్మికులకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. భరోసా క్రింద ఇస్తామని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చి 23 నెలలు అవుతున్న ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయలేదని ఆరోపించారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాల్సిన ప్రభుత్వం కేవలం కాంగ్రెస్ కార్యకర్తలకే ఇండ్లు మంజూరు చేయటం సిగ్గుచేటు వ్యవసాయ కార్మికులకు ఉచితంగా విద్య, వైద్యం అందించాలన్నారు. వ్యవసాయ కార్మికులు సంపాదించే సంపాదనలో 90 శాతం విద్య, వైద్యానికి ఖర్చు చేస్తున్నామని ప్రభుత్వం చెబుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సౌకర్యాలు మెరుగుపడలేదని50 సంవత్సరాలు నిండిన వ్యవసాయ కార్మికులకు నెలకు 7500 పింఛన్ మంజూరు చేయాలని వ్యవసాయ రంగంలో యాంత్రికరణ వచ్చిన వ్యవసాయతర కార్మికుల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నందున వారికి ఉపాధి కల్పించాలన్నారు. అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రోజురోజుకు చట్టాన్ని నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. పెండింగ్ లో ఉన్న ఉపాధి కూలీల వేతనాలు వెంటనే విడుదల చేయాలన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ లకు పెండింగ్ ఉన్న వేతనాలు విడుదల చేయాలని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా సిబ్బంది వ్యవసాయ కార్మికులకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. అధిక ధరలను నియంత్రించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయని కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అసైన్మెంట్ భూములను సాగు చేసుకుంటున్న పేదలకు ఇండ్ల స్థలాలకు పట్టా హక్కులు కల్పించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. అనేక పోరాటాలతో సాధించుకున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చి బిబిజి రాంజీ పేరుతో నూతన బిల్లు తీసుకురావడం మూలంగా కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి కూలీలను రెండు పూటలా ఫోటో తీయాలని విధానానికి స్వస్తి పలకాలన్నారు. పని ప్రదేశంలో కనీస సౌకర్యాలైన త్రాగునీరు, మెడికల్ కిట్టు, టెంటు, వంటి పనిముట్లు ఇవ్వాలన్నారు. ఉపాధి కూలీలకు 200 రోజులు పని కల్పించి రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలన్నారు. మహాసభలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చినవెంకులు, సిఐటియు రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి వీరపల్లి వెంకటేశ్వర్లు, కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు రెమిడాల పరశురాములు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పెంటమల్ల సుకన్య, మండల కార్యదర్శి రెమిడాల బిక్షం, మండల నాయకులు గంగపురం లింగమ్మ, పుట్టల పూజిత, వలమల్ల పరమేష్, పళ్ళ చందన, పోలేబోయినా యాదగిరి, ఉగ్గడి సైదులు, బంటు మల్లయ్య, ఎలగబోయిన నాగయ్య, పుట్టల సైదులు, బూరుగులక్ష్మి, రేఖ శ్రవణ్, కోడిరెక్క నిర్మల పాల్గొన్నారు.మండల అధ్యక్షురాలుగా పెంటమళ్ళ సుకన్య, ఉపాధ్యక్షులుగా ఇంద్రవెల్లి మారయ్య, గంగరపు లింగమ్మ. కార్యదర్శిగా రెమిడాల బిక్షం సహాయ కార్యదర్శులుగా పుట్టల పూజిత, వల్లామల్ల పరమేశ్, 15మందితో నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి

**తుర్కపల్లి ,మే 22 ప్రభాతసూర్య :** తుర్కపల్లి మండలం ములకలపల్లి, పల్లెపహాడ్, తుర్కపల్లి ,గ్రామాల్లోని పిఎసిఎస్ మాదాపురం, చిన్న లక్ష్మాపురం గ్రామాల్లోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న కొనుగోలు ప్రక్రియను రైతులను అడిగి తెలుసుకున్నారు లారీలు రోజురోజు ఎక్కువ సంఖ్యలో వస్తే మా ధాన్యం త్వరగా మిల్లులకు పోతాయని రైతులు వేడుకోగా వారికి లారీలు త్వరగా రోజురోజు వచ్చేలా ఏర్పాటు చేస్తామని చెప్పి అక్కడి సంబంధిత అధికారులతో మాట్లాడి రైతులకు హామీ ఇవ్వడం జరిగింది. దాన్యం కొనుగోలు కేంద్రాల్లో రికార్డులను పరిశీలించి రైతులకు సరియైన మౌలిక వసతులు కల్పించి వారికి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని ఇన్చార్జిలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రవికుమార్ పాల్గొన్నారు

## దేవస్థానం గోశాలకు పశుగ్రాసం విరాళం



**తుర్కపల్లి, మే 22 ప్రభాతసూర్య :** తుర్కపల్లి మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కల్లూరి ప్రభాకర్ రెడ్డి తమ తల్లిగారైన సుక్కమ్మ వ్యవసాయ క్షేత్రం నుండి రెండు ట్రాక్టర్ల పశుగ్రాసాన్ని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి యాదగిరిగుట్ట దేవస్థానం గోశాలకు విరాళంగా అందజేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవస్థానంలో గల గోశాలకు ఎండాకాలం దృష్టిలో ఉంచుకొని పశువులకు పశుగ్రాసాన్ని అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్లూరి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## ఇందుగుల గ్రామంలో ఆర్థిక అవగాహన కార్యక్రమం



**ప్రభాత సూర్య మాడుగుల పల్లి (మే 22)ప్రతినిధి :** మాడుగులపల్లి మండలం ఇందుగుల గ్రామంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ లిటరసీ) -- మనీ వైజ్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ కన్వర్సేషన్ కార్యక్రమాన్ని నల్లగొండ కోఆర్డినేటర్ ఉయ్యాల శివ నిర్వహించారు.ఈ సందర్భంగా (ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజన) (ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన) పథకాల ప్రయోజనాలను గ్రామ ప్రజలకు వివరించారు.అలాగే ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ క్రైమ్స్ మరియు సైబర్ ఫ్రాడ్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ, మోసాల నుంచి రక్షణ పొందేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.ఈ కార్యక్రమంలో మాడుగులపల్లి మండల అసోసియేట్లు ఇందిరా, కర్ణాకర్, గ్రామ ప్రజలు ఇతరులు పాల్గొన్నారు.

**నిర్వహణ:** ఉయ్యాల శివ నల్లగొండ కోఆర్డినేటర్
సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ లిటరసీ -- మనీ వైజ్
"ఆర్థిక అవగాహన -- సురక్షిత భవిష్యత్తుకు పునాది"



## బండ్లగూడలో నూతన ఆరాధన మందిర మహోత్సవం

### విశ్వాసులకు ఆధ్యాత్మిక కేంద్రంగా నిలవాలని ఆకాంక్ష

**పటాన్చెరు, మే 22,ప్రభాత సూర్య :** పటాన్చెరు నియోజకవర్గంలోని జేపీ కాలనీ డివిజన్ పరిధిలో బండ్లగూడ జీఎంఆర్ మార్గ్ కాలనీలో నూతనంగా నిర్మించిన "మారా ఆరాధన మందిరం" ప్రారంభ మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు మాద్రి పృథ్వీరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరాధన మందిర సంఘ సభ్యులు పృథ్వీరాజ్‌ను శాలువాతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రభువైన యేసుక్రీస్తు కృపతో నిర్మితమైన ఈ ఆరాధన మందిరం విశ్వాసులకు ఆధ్యాత్మిక కేంద్రంగా, ఆశీర్వాద నిలయంగా నిలవాలని ఆకాంక్షించారు. దేవుని ప్రేమ, శాంతి ప్రతి కుటుంబంలో నిండాలని ప్రార్థిస్తున్నానని తెలిపారు. సంఘ అభివృద్ధి, విశ్వాసుల సేవలో తన వంతు సహకారం ఎల్లప్పుడూ కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు, సంఘ పెద్దలు, విశ్వాసులు, స్థానిక క్రైస్తవ సహోదరులు, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ నర్సాపూర్ విద్యుత్ ఏడి రమణారెడ్డి

**ప్రభాత సూర్య నర్సాపూర్ మే22:**



నర్సాపూర్ లో శుక్రవారం ఏ సి బి అధికారులు చేసిన దాడుల్లో విద్యుత్ శాఖ ఏ డి రమణారెడ్డి పట్టుబడ్డారు.నర్సాపూర్ మండలానికి చెందిన ఓ కాంట్రాక్టర్ వద్ద 25000 వేలు లంచం తీసుకుంటుండగా స్వయంగా పట్టుకున్నట్లు ఏ సి బి డీఎస్పీ సుదర్శన్ తెలిపారు.మెదక్ జిల్లా నర్సాపూర్ లోని విద్యుత్ కార్యాలయంలో శుక్రవారం ఏ సి బి అధికారులు దాడులు నిర్వహించారు.నర్సాపూర్ మండలానికి చెందిన ఓ కాంట్రాక్టర్ కు సంబంధించిన మూడు లక్షల రూపాయల బిల్లును క్లియర్ చేసేందుకు సదరు కాంట్రాక్టర్ నుండి అధికారి లంచం డిమాండ్ చేశారు.కాంట్రాక్టర్ ఏ సి బి నీ ఆశ్రయించగా దాడులు నిర్వహించి స్వయంగా పట్టుకున్నట్లు డీఎస్పీ సుదర్శన్ తెలిపారు.ప్రభుత్వ కార్యాలయాలలో ఎవరు లంచాలు డిమాండ్ చేసిన తమకు సమాచారం అందించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.లంచం తీసుకుంటూ పట్టుబడ్డ రమణా రెడ్డిని అన్ని ఆధారాలతో కోర్టులో ప్రొడ్యూస్ చేస్తామని డీఎస్పీ సుదర్శన్ తెలిపారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాలలో రైతుల వడ్లు సకాలంలో కొనుగోలు చేయాలని డిమాండ్

**తుర్కపల్లి మే 22 ప్రభాత సూర్య :** తుర్కపల్లి మండలంలోని పలు గ్రామాల్లో రైతులు ఆందోళన పడుతున్నారని,సకాలంలో ధాన్యం కొనుగోలు చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని రైతులు ఆరోపిస్తున్నారు ఇబ్బందులు పడుతున్న రైతులసమస్యలను తెలుసుకుంటున్న బిఆర్ఎస్ నాయకులు. ఇప్పటికైనా వెంటనే రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని వాతావరణ పరిస్థితుల వల్ల అకాల వర్షాలు వస్తాయని రైతులు.

భయపడుతున్నారాని ఈ ప్రభుత్వము మొద్దు నిద్రను మాని రైతుల ధాన్యాన్ని పూర్తిగా కొనాలని బిఆర్ఎస్ పక్షాన హెచ్చరించడం జరిగింది ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరు రామచంద్రారెడ్డి తుర్కపల్లి మాజీ ఎంపీపీ బబ్బురి రవీంద్రనాథ్ గౌడ్ దత్తాయపల్లి మాజీ ఎంపిటిసి గిద్దె కరుణాకర్ మాజీ సర్పంచులు బిచ్చు నాయక్. గుంటి శ్రీశైలం . టిఆర్ఎస్ నాయకులు మహేష్. రమేష్. బద్రు నాయక్ కొడపాక నరసింహులు. రైతులు తదితరులు పాల్గొన్నారు





## మణిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోళ్లపై నిరసన

- రైతులతో కలిసి బతుకమ్మ ఆడి ఆందోళన చేపట్టిన తెలంగాణ రక్షణ సేన
- వెంటనే వరి ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్
- ఆలేరు గేట్ నుంచి బస్టాండ్ వరకు భారీ ర్యాలీ



**ఆలేరు, మే 22 ప్రభత సూర్య:** రైతులు పండించిన వరి ధాన్యాన్ని జాప్యం చేయకుండా వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో ఆలేరు పట్టణంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.తెలంగాణ రక్షణ సేన (టి ఆర్ ఎస్) రాష్ట్ర నాయకులు కందాడి మణిపాల్ రెడ్డి నాయకత్వంలో ఆలేరు గేట్ నుండి బస్టాండ్ వరకు భారీ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా మహిళా రైతులతో కలిసి వినూత్నంగా బతుకమ్మ ఆడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు.ఈ సందర్భంగా కందాడి మణిపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మార్కెట్ యార్డులు, ఐకేపీ కేంద్రాల్లో రైతులు వడ్ల అమ్మకాల కోసం నెలల తరబడి ఎదురుచూస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుల సమస్యలను పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని ఆరోపించారు.రైతులు ఎండల్లో కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ, స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాత్రం సైకిల్ యాత్రలతో కాలక్షేపం చేస్తున్నారని మండిపడ్డారు. రైతులు కష్టపడి పండించిన పంట చేతికొచ్చినా కొనుగోలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల చొరవ తీసుకొని ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని తెలంగాణ రక్షణ సేన నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## దుబ్బచర్ల గ్రామ పంచాయతీ లో అధికార దుర్వినియోగం పై ఫిర్యాదు చేసిన గ్రామస్తులు

సమగ్ర విచారణ జరిపి గ్రామానికి న్యాయం చేయాలని ప్రజల డిమాండ్...!





**మహేశ్వరం ప్రతినిధి (ప్రభాత సూర్య):** మహేశ్వరం మండలం దుబ్బచెర్ల సర్పంచ్,మరియు గ్రామ కార్యదర్శి అధికార దుర్వినియోగం చేశారని గ్రామస్తుల ఆరోపణ..దుబ్బచెర్ల గ్రామపంచాయతి సర్పంచ్ లిల్లీమేరి భర్త ఏరువ స్లీవారెడ్డి మరియు గ్రామపంచాయతి కార్యదర్శి శ్రీనివాస్ నాయక్ కలిసి అధికార దుర్వినియోగంతో (ఎస్సి) మాదిగల స్మశాన వాటికను స్వాధీనం చేసుకుని వారి స్వప్రయోజనాలకోసం వినియోగిస్తున్నారు. గ్రామపంచాయతి కార్యదర్శి, మరియు సర్పంచ్ భర్త వల్ల గ్రామ ప్రజలకు నష్టం జరుగుతుంది.ఎస్సి వర్గానికి చెందిన ప్రజల హక్కులు దెబ్బతింటున్నాయి.ఈ విషయంపై గతంలో పలు మార్లు గ్రామస్థాయి అధికారులకు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోలేదు.కాబట్టి ఈ విషయాన్ని గమనించి గ్రామపంచాయతి భూమిపై జరిగిన అక్రమాలను వెంటనేపరిశీలించాలని,బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ,భూమిని తిరిగి గ్రామపంచాయతికి అప్పగించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ..సంబంధిత అధికారులపై విచారణ జరపాలని ఎం పి డి ఓ, ఎం ఆర్ ఓ,ఆర్ డి ఓ,డి పి ఓ కు పిర్యాదు చేశామన్నారు దుబ్బచెర్ల గ్రామస్థులు ఈ కార్యక్రమంలో ఎర్ర కృష్ణ,పొట్టగళ్ల అశోక్,ఎర్ర రాజు,నడ్డి నరేష్,నడ్డి నర్సింహ,పొట్టగళ్ల దేవేందర్,జాను నాయక్ తదితరులు పాల్గొన్నారు..

# శంషాబాద్ మండలంలో కోట్ల రూపాయల ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం

- ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ చోరవతోనే ఇదంతా జరుగుతుంది
- సీఎం మనిషిని అని చెప్పుకుంటూ దౌర్జన్యాలు
- చర్యలు తీసుకోవడంలో అధికారులు పూర్తిగా విఫలం
- తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్‌రెడ్డి



**గండిపేట : సూర్య ప్రతినిధి:** ప్రజలకు ఉపయోగపడాల్సిన కోట్లాధి రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నా పట్టించుకునే నాధులే లేరని, దీనికి మూలసూత్రదారి ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ వెనుకుండి నడిపిస్తున్నారని తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆయనకు తెలియకుండానే ఈ వ్యవహారం నడిచిందా... లేక తెలిసి కూడా నిమ్మకు నీరెత్తినట్లు కూర్చున్నారో సమాదానం చెప్పాలన్నారు. శుక్రవారం కాటేదాన్‌లోని బీజేపీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఎవరో ఒక సోసైటీ వైస్ చైర్మన్ నేను సీఎంకి అత్యంత సన్నిహితుడిని, నా వెనుక పెద్దలు ఉన్నారు అని చెప్పుకుంటూ నియోజకవర్గంలో ఇష్టారాజ్యంగా చక్రం తిప్పుతుంటే నాలుగు సార్లు గెలిచిన ప్రకాష్‌గౌడ్ తన ఉనికిని కొల్పోయారా ఆయన కేవలం డమ్మీ ఎమ్మెల్యేగా మిగిలిపోయారా అని నిలదీశారు. శంషాబాద్ మండలంలలోని సర్వే నెంబర్లు 172 నుంచి 180 వరకు ఉన్న వివాదాస్పంద ప్రభుత్వ భూములను, అలాగే సర్వే నెంబర్ 626/1 పరిధిలోని క్రిమినల్ కేసులు ఉన్న భూములను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టడం అత్యంత దుర్మార్గం అన్నారు. ఇంత పెద్ద కుంభకోణంలో స్థానిక అధికార పార్టీ ప్రజాప్రతినిధి ప్రమేయం లేకుండా తహసీల్దార్ అంత సాహసం చేయగలరా..? ఈ స్కామ్‌లో ఎమ్మెల్యే పాత్ర ఎంతో ఉందన్నారు. ప్రభుత్వ భూమిపై నిర్ణయం తీసుకోవాలంటే కలెక్టర్ ద్వారా ప్రభుత్వ దష్టికి వెళ్లాలి, కానీ ఇక్కడ శంషాబాద్ తహసీల్దార్ తానే సీపీఎల్‌ఏ అనుకుని ఫిబ్రవరి 28న అడ్డగోలుగా ప్రొసీడింగ్స్ జారీ చేశారన్నారు. కోర్టు పేరు చెప్పి ఈ ఉత్తర్వులు ఇవ్వడం ఎనుక ఉన్న అసలు సూత్రధారులు ఎవరు అని ప్రశ్నించారు. ఇప్పటికే 94 ఎకరాల భూమిని ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేశారన్నారు. మరో 176 ఎకరాల ప్రభుత్వ భూమిని కూడా అన్యాక్రాంతం చేయడానికి ఫైల్ సిద్ధం చేయడం చూస్తుంటే శంషాబాద్‌ను దోచుకోవడానికి ఒక పెద్ద గ్యాంగ్ తయారైందని స్పష్టమవుతుందన్నారు. ఏసీబీ విచారణ ఎక్కడి వరకు వచ్చిందా వ్యవహారంపై ఇప్పటికీ ఏసీబీ దష్టి సారించిందని, తహసీల్దార్‌ను పిలిపించి విచారిస్తున్నారని తెలుస్తుందన్నారు. మరి ఈ విచారణను నీరుగార్చకుండా దీని వెనుక ఉన్న ఆ సోసైటీ వైస్ చైర్మన్ ఎవరు, ఆ పెద్ద తలకాయలు ఎవరివో ఏసీబీ బయటపెట్టాలన్నారు. పత్రికల్లో వార్తలు వచ్చాక ప్రభుత్వ పెద్దలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు లీకులు ఇవ్వడం కాదు, తక్షణమే ఆ తహసీల్దార్‌పై క్రిమినల్ కేసులు పెట్టి సస్పెండ్ చేయాలన్నారు. రూ.1000 కోట్ల విలువైన ప్రభుత్వ భూములు స్కామ్ కాబట్టి కేవలం తహసీల్దార్‌ను బలిపశువును చేసి పెద్దలను వదిలేయకుండా సిట్టింగ్ జడ్జి లేదా సీబీఐ/ ఉన్నత స్థాయి విచారణ జరిపించాలన్నారు. తన నియోజక వర్గంలో ఇంత పెద్ద ల్యాండ్ స్కామ్ జరుగుతున్నా అడ్డుకోలేకపోయినందుకు ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ నైతిక బాధ్యత వహించాలన్నారు. లేదా ఈ స్కామ్‌లో ఆయనకు సంబంధం లేదని నిరూపించుకోవాలన్నారు. అక్రమంగా ప్రైవేట్ వ్యక్తులకు బదలాయించిన 94 ఎకరాల ప్రొసీడింగ్స్‌ను వెంనటే రద్దు చేసి మిగిలిన 176 ఎకరాల ప్రభుత్వ భూమి చుట్టూ రక్షణ గోడలను బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## మహిళా సంక్షేమానికి మరింత సేవలు అందించాలని ఆకాంక్ష

**పటాన్చెరు, మే 22,ప్రభాత సూర్య :** తెలంగాణ మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమితులైన శశికళ యాదవ్ రెడ్డి పటాన్‌చెరు లయన్స్ క్లబ్ చైర్మన్, మాజీ జడ్పీటీసీ మాదిరి జైపాల్ ముదిరాజ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జైపాల్ ముదిరాజ్ ఆమెకు అభినందనలు తెలియజేస్తూ మహిళా సంక్షేమం, మహిళల హక్కుల పరిరక్షణ, మహిళా సాధికారత దిశగా చేపట్టే కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశ్ రావు, మతిన్, జనార్దన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ అనిరుద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ-శాఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అశోక్‌కు సన్మానం

**ఆలేరు మే 22 ప్రభాత సూర్య..** ఆలేరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన గంధమల్ల అశోక్‌ను షార్బణాపురం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సైదాపురం సురేష్ ఆధ్వర్యంలో ఆలేరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా నాయకులు అశోక్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, పార్టీ బలోపేతానికి ఆయన కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బుగ్గ నవీన్, సీత శ్రీహరి, కారే రమేష్, గడ్డమీద నరేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా మాజీ మండల పార్టీ అధ్యక్షుడు వేంకటేశ్వర రాజును కూడా నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించి ఆయన సేవలను కొనియాడారు.

## గీతంలో వినూత్న మార్గదర్శన కార్యక్రమం

### విద్యార్థుల సాధికారతే లక్ష్యంగా ప్రారంభించిన టీఎంసీజీ డైరెక్టర్ డాక్టర్ రోజీనా మాథ్యూ

**పటాన్చెరు, మే 22,ప్రభాత సూర్య :** అర్థవంతమైన మార్గదర్శనం, సలహాల ద్వారా విద్యార్థులకు సాధికారత కల్పించే లక్ష్యంతో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఒక వినూత్న విద్యార్థి మార్గదర్శన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. గీతం వృత్తిపరమైన సలహాల కేంద్రంలోని శిక్షణ, మార్గదర్శకత్వం, వృత్తిపరమైన సలహాలు (టీఎంసీజీ) డైరెక్టర్ డాక్టర్ రోజీనా మాథ్యూ దీనికోసం ఓ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. విద్యార్థులు తమ విద్య, వృత్తి, వ్యక్తిగత అభివృద్ధికి సంబంధించిన ఆందోళనలను పరిష్కరించుకోవడంలో సహాయ పడటానికి 'టాక్ టైమ్' పేరుతో ఒక ప్రత్యేకమైన ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా, డాక్టర్ మాథ్యూ 2026 మే 11 నుంచి డిసెంబరు 31 మధ్య కాలంలో, ప్రతిరోజూ సాయంత్రం 4.00 నుంచి 5.30 గంటల వరకు సమయాన్ని కేటాయిస్తున్నారు. ఈ సమయంలో విద్యార్థులకు 15 నిమిషాల చొప్పున వ్యక్తిగత సంభాషణకు (నేరుగా మాట్లాడటం) ఆమె అవకాశం కల్పిస్తున్నారు. శని, ఆదివారాలు మినహా, మిగిలిన అన్ని పనిదినాలలో ఈ సెషన్లు అందుబాటులో ఉంటున్నాయి. నైపుణ్యాభివృద్ధి-పరిశ్రమ సంసిద్ధత, వృత్తి మార్గదర్శనం-మార్గాలు, మార్గదర్శకత్వం-వృత్తిపరమైన అభివృద్ధి,




అభిప్రాయాలు-ఆందోళనలకు సంబంధించిన విషయాలను చర్చించడానికి విద్యార్థులకు సౌకర్యవంతమైన, బహిరంగ వేదికను అందించేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. ఈ కార్యక్రమం విద్యార్థులను తమ ఆలోచనలను స్వేచ్ఛగా వ్యక్తపరచడానికి, సందేహాలను నివృత్తి చేసుకోవడానికి మార్గనిర్దేశం కోరడానికి, సహాయక వాతావరణంలో నిర్మాణాత్మక సలహాలను పొందడాన్ని ప్రోత్సహిస్తోంది. ఈ కార్యక్రమం యొక్క ఉద్దేశాన్ని డాక్టర్ రోజీనా మాథ్యూ వివరిస్తూ, విద్యార్థులు తమ ఆలోచనలను బహిరంగంగా పంచుకోవడానికి, ముఖ్యమైన నిర్ణయాలపై స్పష్టత పొందడానికి, వ్యక్తపరచడానికి సంకోచించిన ఆలోచనలను చర్చించడానికి, వారి విద్యా, వృత్తిపరమైన ఎదుగుదలను ప్రభావితం చేసే సవాళ్లపై కొత్త దృక్కోణాలను పొందడానికి వీలుగా నిజమైన, అర్థవంతమైన సంభాషణలను సృష్టించడం ఈ టాక్ టైమ్ కార్యక్రమ ఉద్దేశ్యమని చెప్పారు. స్లాట్ల సంఖ్య పరిమితంగా ఉన్నందున, విద్యార్థులు తమ వంతుగా సమయాన్ని పొందేటప్పుడు స్పష్టమైన చర్చాంశాలతో సిద్ధంగా రావాలని, అవకాశాన్ని బాధ్యతాయుతంగా ఉపయోగించుకోవాలని, సార్థకమైన సంభాషణను చేయాలని ఆమె స్పష్టీకరించారు. విద్యార్థులతో తాను పంచుకున్న క్యూఆర్ కోడ్ లేదా వెబ్ లింక్ ద్వారా అపాయింట్ మెంట్లను రిజర్వు చేసుకోవాలని డాక్టర్ రోజీనా సూచించారు.



## కెటిఆర్‌తో ఉమ్మడి జిల్లా నేతల భేటీ

### సభ్యత్వ నమోదుపై నేతల చర్చ

నిజామాబాద్,మే22 : ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భేటీ అయ్యారు. హైదరాబాద్‌లోని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి నివాసంలో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు చెందిన నియోజకవర్గ ఇన్‌చార్జీలతో ప్రత్యేక సమావేశం అయ్యారు. బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు ప‌క్రియతో పాటు, పలు అంశాలపై నేతలతో కేటీఆర్ చర్చించారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యుడు కేఆర్ సురేష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ గంగాధర్ గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు జీవన్ రెడ్డి, సురేందర్, బిగాల గణెలిష్‌గుప్తా , హన్మంత్ షిండే తదితరులున్నారు.

## సిరిసిల్ల జిల్లాలో విషాద ఘటన

### ఈతకు వెళ్లిన ఇద్దరు విద్యార్థుల దుర్మరణం

రాజన్న సిరిసిల్ల,మే22: సిరిసిల్ల జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. స్నేహితులతో కలిసి సరదాగా ఈతకు వెళ్లి ఇద్దరు ఇంటర్ విద్యార్థులు మృతి చెందారు. వివరాల్లోకి వెళ్తే.. సిరిసిల్ల పట్టణం శాంతి నగర్‌కు చెందిన ఎదురుగట్ల హరిచరణ్ గౌడ్ (17), వేములవాడ మండలం చీర్లవంచ ఆర్ అండ్ ఆర్ కాలనీకి చెందిన అల్లం మణికంఠ (17 ), తన స్నేహితులతో కలిసి ఈతకోసం సిరిసిల్ల శివారులోని మానేరు వాగులోని నీటిగుంటలోకి దిగారు. ఈతరాకపోవడంతో మణికంఠ, హరి చరణ్ గౌడ్ నీట మునిగి గల్లంతయ్యారు. భయాందోళనతో తోటి స్నేహితులు కేకలు వేసి స్థానికులకు సమాచారం అందించారు. అగ్నిమాపక శాఖ అధికారులు, పోలీస్ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని మణికంఠ, హరిచరణ్ గౌడ్‌లో మృతదేహాలను వెలికి తీశారు. ఇద్దరు బాలురు మృతి చెందడంతో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. బాధిత కుటుంబాలను బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట అగయ్య, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి పరామర్శించి ఓదార్చారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తంగళ్లపల్లి ఎస్ఐ ఉపేంద్ర చారి తెలిపారు.

## ఇండ్లు కోల్పోతున్న వారికి న్యాయం చేస్తాం

### ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ హామీ

ఖమ్మం,మే: రోడ్డు నిర్మాణంలో ఇండ్లు నష్టపోతున్న బాధితులకు మంత్రి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో తప్పకుండా న్యాయం చేస్తామని ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి భరోసా ఇచ్చారు. శుక్రవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి 30వ వార్డులోని ఆటోనగర్ టూ మద్దులపల్లి రోడ్డు ఏర్పాటు పనులను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆటోనగర్ కాలనీలో రోడ్డు విస్తరణ కారణంగా ఇండ్లు కోల్పోతున్న బాధితులు తమకు న్యాయం చేయాలని కమిషనర్‌ను వేడుకున్నారు. వారి సమస్యలను విన్న కమిషనర్ స్పందిస్తూ.. ప్రజలు రోడ్డు నిర్మాణానికి సహకరించాలని, బాధితులకు తగిన న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆటోనగర్ ప్రారంభం నుండి ఇండ్ల వరకు 40 అడుగులు రోడ్డు నిర్మితమయ్యేలా మంత్రి దృష్టికి తీసుకువెళతానని హామీ ఇచ్చారు. ఇలా చేయడం వల్ల ప్రహరీ గోడలు మాత్రమే పోయే అవకాశం ఉంటుందన్నారు. అందుకు పూర్తి సహకారం కావాలని, అలాగే బాధితులు ఓ మెమరండాన్ని సమర్పించాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ జిల్లా, మండల అధికారులు పాల్గొన్నారు.

## పెండింగ్ సమస్యల కోసం విఓఎల ఆందోళన

ఖమ్మం,మే22: ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలంలో ఐకెపి (సెర్ప్) పరిధిలో పని చేస్తున్న వీఓఏలు తమ పెండింగ్ సమస్యల పరిష్కారం కోరుతూ శుక్రవారం వీఓఏ జాక్ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మెలో పాల్గొని ఎర్రుపాలెం ఐకేపీ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం విడుదల చేసిన జీఓ ప్రకారం అమలు చేయాల్సిన పలు అంశాలు ఇంకా అమలులోకి రాలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ముఖ్యంగా వీఓఏ లకు తగిన వేతనాలు, పదోన్నతులు, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. తమ ప్రధాన డిమాండ్లు అయిన నెలకు రూ.20 వేల వేతనం అమలు చేయాలని, తమను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీ అమలు చేసి, అర్హులైన వీఓఏలను సీసీ లుగా ప్రమోట్ చేయాలని, రూ.20 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని, వీఓఏ లకు ట్యాబ్ సౌకర్యం కల్పించాలని, జీఓ 58ను సవరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి తక్షణ చర్యలు తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు, ధర్నాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. సమ్మె చేస్తున్న వీఓఏ లకు ఏపీఓ నాగరాజు, ఈజిఎస్ సిబ్బంది, మండల జీపీఓలు తమ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఓఏల మండల అధ్యక్షురాలు పడగల కనకదుర్గ, వీఓఏలు శీలం కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.

## కట్నం కోసం అత్తింటి వారి వేధింపులు

### ఎస్పీకి ఫిర్యాదు చేసిన మహిళ

నల్లగొండ,మే22: తనను మానసిక, భౌతిక వేధింపులకు గురి చేసిన అత్త వారింటిపై చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతూ ఓ మహిళ సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహకు శుక్రవారం ఫిర్యాదు చేసింది. వివరాలు ఇలా ఉన్నాయి. పెన్‌పహాడ్ మండలం మోర్సకుంట తండాకు చెందిన అంజలి, చిలుకూరు మండలం కొమ్ముబండ తండాకు చెందిన బానోతు జగన్‌కు మూడేండ్ల క్రితం వివాహం జరిగింది. ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ ఇరువురు అరుణాచల్ ప్రదేశ్‌లో ఉంటున్నారు. వేసవి సెలవులు కావడంతో ఇంటికి వచ్చారు. కాగా అదనపు కట్నం కోసం భర్తతో పాటు అత్త, మామా, ఆడబిడ్డ, మరిది తనను వేధిస్తున్నట్లు అంజలి తెలిపింది. మూడు నెలల గర్భవతి అని కూడా చూడకుండా వారు ఇష్టం వచ్చినట్లు కొట్టగా తనకు గర్భస్రావం అయితే డాక్టర్ సర్టిఫికెట్‌తో పెన్‌పహాడ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు చెప్పింది.

# ఇస్నాపూర్ మున్సిపాలిటీలో అభివృద్ధి పరుగులు

### ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధి.. సంక్షేమ కార్యక్రమాలు.

### పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

### వివిధ కాలనీలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన..





**పటాన్చెరు, మే 22,ప్రభాత సూర్య :** ఇస్నాపూర్ మున్సిపాలిటీ ప్రజలు ఎంతో నమ్మకంతో బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టారని.. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రతి కాలనీలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని పాశమైలారం, ఇస్నాపూర్, చిట్కుల్ వార్డులలో అంతర్గత మురుగునీటి కాలువలు, సిసి రోడ్ల నిర్మాణ పనులకు పాలకవర్గం సభ్యులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డు శరవేగంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. పారిశ్రామికవాడగా ఉండడంతో పెద్ద ఎత్తున ప్రజలు ఉపాధి పొందుతూ ఇక్కడే స్థిర నివాసం ఏర్పరచుకుంటున్నారని పేర్కొన్నారు.. ఇందుకు అనుగుణంగా ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. ప్రభుత్వ సహకారం.. పరిశ్రమల సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుమలత, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, సీనియర్ నాయకులు, కౌన్సిలర్ పాండు, మాజీ ఎంపీటీసీ నరేందర్ రెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు మమత, వెంకటేష్, ఆంజనేయులు, రాహుల్ రెడ్డి, ఈశ్వరమ్మ, కిషోర్ రెడ్డి, మంజుల, సంధ్య నవీన్ రెడ్డి, నరేందర్ రెడ్డి, లత, అరుణ్, రాజు, కో ఆప్షన్ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి, నిజాముద్దీన్ బాబా, సోనియా రాజు, ఆసియా బేగం, తదితరులు పాల్గొన్నారు.

## పంట అమ్ముకోలేక గోస పడుతున్న రైతు

### సర్కార్ తీరుపై మాజీ ఎమ్మెల్యే రసమయి ఆగ్రహం

కరీంగనర్,మే22:పంట పండితే సంతోషించాల్సిన రైతన్న నేడు అమ్ముకోవడానికి దుఃఖిస్తున్నాడని.. ధాన్యం కొనుగోళ్లలో తీవ్రంగా జాప్యం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ధ్వజమెత్తారు. తిమ్మాపూర్ మండల కేంద్రంలో పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. రెండు నెలలుగా రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ఉంటూ, ధాన్యం కొనకపోవడంతో అష్టకష్టాలు పడుతున్నారన్నారు. సకాలంలో ధాన్యం కొనకపోవడంతో అప్పులు తీర్చలేక, ఎండవేడిమి తట్టుకోలేక రైతులు చనిపోతున్నారు. చీలాపూర్ గ్రామానికి చెందిన బాలయ్య అనే రైతు ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమన్నారు. మానకొండూర్ నియోజకవర్గంలో ఇప్పటికే 8మందికి పైగా చనిపోయారనీ, ఇవన్నీ ప్రభుత్వ హత్యలే అన్నారు. ఫొటోలకు పోజులు కొట్టి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి, వాటిని పర్యవేక్షించడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. కొనుగోలు కేంద్రాల్లో తీవ్ర దోపిడీ జరుగుతున్నదనీ, స్వయంగా రైతులే తనకు చెప్పుకుని బాధపడుతున్నారనీ, ఏనాడు రాని నాణ్యమైన వడ్లు ఈ ఏడు వచ్చాయనీ, అలాంటి వడ్లను బీ గ్రేడ్ కు తీసుకొచ్చి రైతును ఆర్థికంగా దోచుకు తింటున్నా ఎవరు పట్టించుకోవడం లేదు ఆగ్రహం వ్యక్తం చేశారు. ాానకొండూర్ నియోజకవర్గంలో ఎక్కడా కూడా ఏ గ్రేడ్ ధాన్యం రావడం లేదా..? అని ప్రశ్నించారు. బీ గ్రేడ్ ధాన్యం పేరు చెప్తూ బస్తా వడ్లపై రూ.20 దోచుకు తింటున్నది ఇక్కడున్న ఎమ్మెల్యే, కాంగ్రెస్ ప్రభుత్వమని ఆరోపించారు. యూరియా ఇచ్చేందుకు యాప్ లు పెట్టి రైతుల బతులకును ఆగం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా..? అని అడిగారు. బస్తాకు 43కిలోల తూకం పెట్టి రైతును నిలువునా దోచుకుంటున్నప్పటికీ ఎమ్మెల్యే కవ్వంపల్లి ఏమి పట్టనట్లు ఉండడం ఏంటని అడిగారు. కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న దోపిడీపై దమ్ముంటే చర్చకు రావాలని డిమాండ్ చేశారు. 8మంది రైతులు చనిపోతే కనీసం పరామర్శకు పోని దౌర్భాగ్యుడు కవ్వంపల్లి అని విమర్శించారు. ఇల్లంతకుంట రైతులు పొద్దుతిరుగుడు పెడితే కనీసం పంట కొనుగోలు చేసే పరిస్థితి ఈ ప్రభుత్వానికి లేదన్నారు. అన్ని మండలాల్లో మక్కలు పండితే కొనే దిక్కేలేదు..పంటకొనే నాథుడు లేకపోవడంతో మూడు నాలుగు నెలలుగా కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు పడిగాపులు కాస్తున్నారనీ, అయినా వారి గురించి పట్టించుకోవడం లేదని ఎమ్మెల్యేపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 60శాతం వడ్లు కొనుగోలు కేంద్రాల్లోనే ఉన్నయ్ అనీ ఇసుక క్వారీలకు వెళ్లే లారీలను కొనుగోలు కేంద్రాలకు తీసుకుపోవాలనీ, ఇప్పటికే ఇసుక క్వారీలు, గ్రానైట్ మాఫియా, ల్యాండ్ మాఫియా చెప్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి ఆ పైసలు కూడా సరిపోకపోతే ప్రజల కిడ్నీలు కూడా అమ్ముకోవడానికి వెనుకాడడని మండిపడ్డారు. వర్షాలు వచ్చేలోపు రైతుల పంటలు కొనాలని, సన్ ఫ్లవర్ తో పాటు మక్కలను వెంటనే కొనుగోలు చేయాలని రైతుల నుండి డిమాండ్ పెరుగుతోందని చెప్పారు. లేదంటే ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసుకొని, రైతులతో కలిసి క్యాంపు కార్యాలయం ఎదుట ధాన్యం పోసి నిరసనకు దిగుతామని హెచ్చరించారు.

## పేదల ఆరోగ్యంతో చెలగాలం

### 30 పడకల ఆస్పత్రిని ప్రారంభించకుండా చోద్యం

### మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్

నల్లగొండ,మే22:రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతుందని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ ఆరోపించారు. నల్లగొండ జిల్లా హాలియా పట్టణంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రభుత్వ ఆసుపత్రిని శు క్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో పూర్తయిన హాస్పిటల్‌ను కూడా ప్రారంభించలేని అసమర్థ ప్రభుత్వమని విరుచుకుపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వంలో నిధులు మంజూరై పనులు 30 పడకల ఆసుపత్రి ప్రారంభించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు.హాస్పిటల్ ప్రారంభమైతే వైద్యం చేయించుకోవడానికి రోజుకు వందలాదిగా రోగులు వచ్చే పరిస్థితి ఉండేదని పేర్కొన్నారు. 30 పడకల సౌకర్యం అందుబాటులోకి తీసుకొని రాకపోవడంతో చుట్టుపక్కల ఐదు మండలాల ప్రజలు ఇబ్బంది పడుతున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన హాస్పిటల్‌కు కేసీఆర్ పేరు ఉంటుందనే అక్కసుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభోత్సవం చేయడం లేదని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే ఒక్కసారి కూడా హాస్పిటల్‌ను సందర్శించిన పాపాన పోలేదని మండిపడ్డారు. నియోజకవర్గ ప్రజల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లడంలో పూర్తిగా విఫలమయ్యారని వెల్లడించారు.తక్షణమే 10, 15 రోజుల్లో హాస్పిటల్‌ను ప్రజలకు అంకితం చేయాలని, డాక్టర్లు, సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట రాష్ట్ర మాజీ ఆప్కాబ్ చైర్మన్ యడవల్లి విజేందర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు రిక్కల ఇంద్రసేనారెడ్డి, కర్ణ నర్సిరెడ్డి , బీఆర్ఎస్ హాలియా పట్టణ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## అగ్ని-1 బాలిస్టిక్ క్షిపణ పరీక్ష విజయవంతం

చాందీపూర్,మే22: స్వల్పశ్రేణి లక్ష్యాలను ఛేదించే అగ్ని-1 బాలిస్టిక్ క్షిపణ పరీక్ష విజయవంతమైంది. ఒడిశా తీరంలోని చాందీపూర్‌లోనున్న ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ నుంచి వ్యూహాత్మక దళాల కమాండ్ (ఎస్ఎఫ్‌సీ) ఆధ్వర్యంలో శుక్రవారంనాడు ఈ క్షిపణ పరీక్ష జరిగింది. ఉపరితలం నుంచి ఉపరితలం పైకి దాడి చేసే స్వల్పశ్రేణి బాలిస్టిక్ క్షిపణి పరీక్షను ఎస్ఎఫ్‌సీ విజయవంతంగా ప్రయోగించి నట్టు రక్షణ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ పరీక్షతో అన్ని కార్యాచరణ, సాంకేతిక పరిమితులను విజయవంతంగా ధ్రువీకరించినట్టు పేర్కొంది. గత ఏడాది జూలైలోనూ ఇదేతరహా పరీక్షను డీఆర్‌డీఓ విజయవంతంగా నిర్వహించింది. ఈ క్షిపణి 700 నుంచి 1,200 కిలోమీటర్ల లక్షాలను సునాయాసంగా ఛేదించగలదు. అణ్వాయుధాలను మోసుకెళ్లే శక్తివంతమైన క్షిపణిగా దీనిని డీఆర్‌డీఓ అభివృద్ధి చేసింది. కాగా, ఈనెల మే 8న అడ్వాన్స్ అగ్ని మిజైల్‌ను ఒడిస్సాలోని అబ్దుల్ కలాం ఐలాండ్ నుంచి ఇండియా విజయవంతంగా పరీక్ష చేసింది. మల్టిపుల్ ఇండిపెండెంట్లీ టా÷-గర్గ÷టెడ్ రీ-ఎంట్రీ వెహికల్ సిస్టమ్ (ఎంఐఆర్‌వీ)తో ఈ క్షిపణి పరీక్ష నిర్వహించారు. వేర్వేరు ప్రదేశాల్లో ఉన్న బహుళ లక్ష్యాలను ఈ క్షిపణి విజయవంతంగా ఛేదించింది. ఇండియాకు పెరుగుతున్న ముప్పు అవకాశాలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అవసరమైన సన్నద్ధతను ఎంఐఆర్‌వీ చాటిచెప్పిందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ డీఆర్‌డీఓను ప్రశంసించారు.

## హైదరాబాద్ లో టెస్లా ఇవి కార్ల షోరూం

### మంత్రి శ్రీధర్ బాబుతో కంపెనీ ప్రతినిధుల భేటీ



హైదరాబాద్,మే22 : ఇవి వాహనాల దిగ్గజ సంస్థ టెస్లా త్వరలో హైదారాబాద్‌లో విక్రయ, సేవల కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చింది. శుక్రవారం నాడు ఆ సంస్థ ఇండియా ప్రతినిధులను ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో బేటీ అయిన సందర్భంగా తాము ఇక్కడ అమ్మకాలు ప్రారంభించేందుకు ఆసక్తితో ఉన్నటు వెల్లడించారు. విద్యుత్తు వాహనాలు, ఇంటెలిజెంట్ మొబిలిటీ వ్యవస్థలకు అవసరమైన అత్యాధునిక సాంకేతికతలతో కూడిన ఎకోసిస్టంను తెలంగాణాలో అభివృద్ధి చేసినట్టు ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఈ సందర్బంగా తెలిపారు. సెమీ కండక్టర్ డిజైన్, ఆటోమొబైల్ సాఫ్ట్ వేర్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, డీప్ టెక్నాలజీ రంగాలకు ప్రధాన కేంద్రంగా రాష్ట్రం ఎదిగిందని చెప్పారు. హైదరాబాద్ లో టెస్లా విద్యుత్తు వాహనాల సేల్స్, సర్వీసు సెంటర్లను ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చిన టెస్లా ఇండియా జనరల్ మేనేజర్ శరద్ అగర్వాల్, లీడ్ పబ్లిక్ పాలసీ, బిజినెస్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ రజత్ లను శ్రీధర్ బాబు ప్రత్యేకంగా అభినందించారు. టెస్లా ఇప్పటి వరకు దేశంలో నాలుగు సేల్స్ షోరూంలను ఏర్పాటు చేయగా తదుపరి కేంద్రంగా హైదరాబాద్ ను ఎంపిక చేసుకోవడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేసారు. టెస్లా కేవలం ఇవి కార్ల కంపెనీ మాత్రమే కాదని, ఎలక్ట్రిక్ వాహనాల సాఫ్ట్‌వేర్, సెమీకండక్టర్లు, కృత్రిమ మేధస్సు (ఏఐ), రోబోటిక్స్, బ్యాటరీ టెక్నాలజీలు, అధునాతన తయారీ రంగాల్లో నూతన ఆవిష్కరణలను పరిచయం చేసిన సంస్థగా ఎదిగిందని మంత్రి పేర్కొన్నారు. టెస్లా దీర్ఘకాలిక సాంకేతిక లక్ష్యాలకు తెలంగాణలో ఉన్న ఎకోసిస్టం బాగా సరిపోతుందని ఆయన తెలిపారు.

# వేరుశనగలు తింటే నిజంగా కొలెస్ట్రాల్ తగ్గుతుందా?..

చాలా మంది వేరుశెనగలు తింటే కొలెస్ట్రాల్ పెరుగుతుందని అనుకుంటారు. కానీ ఇది పూర్తిగా నిజం కాదు. వేరుశెనగలలో మన శరీరానికి ఉపయోగపడే ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ప్రతి ఒక్కరి ఇంట్లో ఉండే పదార్థాల్లో పల్లీలు ఒకటి. పల్లీలను చట్నీలు, పొడులు, స్వీట్లు ఇలా అనేక వంటకాల్లో వాడుతారు. అయితే చాలా మంది వేరుశెనగలు తింటే కొలెస్ట్రాల్ పెరుగుతుందని అనుకుంటారు. కానీ ఇది పూర్తిగా నిజం కాదు. వేరుశెనగలలో మన శరీరానికి ఉపయోగపడే ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ముఖ్యంగా మోనోఅన్‌శాచురేటెడ్ ఫ్యాట్స్ ఉండటం వల్ల ఇవి గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ప్రతి ఒక్కరి ఇంట్లో ఉండే పదార్థాల్లో పల్లీలు ఒకటి. పల్లీలను చట్నీలు, పొడులు, స్వీట్లు ఇలా అనేక వంటకాల్లో వాడుతారు. అయితే చాలా మంది వేరుశెనగలు తింటే కొలెస్ట్రాల్ పెరుగుతుందని అనుకుంటారు. కానీ ఇది పూర్తిగా నిజం కాదు. వేరుశెనగలలో మన శరీరానికి ఉపయోగపడే ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ముఖ్యంగా మోనోఅన్‌శాచురేటెడ్ (వీఖఖీూ), పాలీఅన్‌శాచురేటెడ్ (ౄఖఖీూ) ఫ్యాట్స్ ఉండటం వల్ల ఇవి గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఈ మంచి కొవ్వులు రక్తంలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్ (ఎణూ) ను పెంచడంలో సహాయపడతాయి. అంతేకాకుండా వేరుశెనగలలో ప్లాంట్ స్టెరాల్స్ అనే పదార్థాలు ఉంటాయి. ఇవి మనం తీసుకునే కొలెస్ట్రాల్‌ను శరీరం గ్రహించకుండా అడ్డుకుంటాయి. దీనివల్ల రక్తనాళాలు మూసుకుపోవడం, గుండె జబ్బులు వచ్చే



ప్రమాదం తగ్గుతుంది. ఈ మంచి కొవ్వులు రక్తంలో చెడు కొలెస్ట్రాల్ (ౠణూ) ను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్ (ఎణూ) ను పెంచడంలో సహాయపడతాయి. అంతేకాకుండా వేరుశెనగలలో ప్లాంట్ స్టెరాల్స్ అనే పదార్థాలు ఉంటాయి. ఇవి మనం తీసుకునే కొలెస్ట్రాల్‌ను శరీరం గ్రహించకుండా అడ్డుకుంటాయి. దీనివల్ల రక్తనాళాలు మూసుకుపోవడం, గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. వేరుశెనగలలో రెస్వెరాట్రాల్ అనే యాంటీఆక్సిడెంట్ కూడా ఉంటుంది. ఇది రక్తనాళాలను ఆరోగ్యంగా ఉంచి, రక్తం సజావుగా ప్రవహించేలా చేస్తుంది. అలాగే ఒలిక్ ఆమ్లం ఉండటం వల్ల ఇది ఆలివ్ ఆయిల్‌లా గుండెకు మేలు చేస్తుంది. ఇంకా ఆర్జినైన్ అనే అమైనో ఆమ్లం రక్తనాళాలను విస్తరింపజేసి రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. వేరుశెనగలలో రెస్వెరాట్రాల్ అనే యాంటీఆక్సిడెంట్ కూడా ఉంటుంది. ఇది రక్తనాళాలను ఆరోగ్యంగా ఉంచి, రక్తం సజావుగా ప్రవహించేలా చేస్తుంది. అలాగే ఒలిక్ ఆమ్లం ఉండటం వల్ల ఇది ఆలివ్ ఆయిల్‌లా గుండెకు మేలు చేస్తుంది. ఇంకా ఆర్జినైన్ అనే అమైనో ఆమ్లం రక్తనాళాలను విస్తరింపజేసి రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. పోషకాల పరంగా చూస్తే, వేరుశెనగలలో మెగ్నీషియం, పొటాషియం, రాగి వంటి ఖనిజాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. అలాగే విటమిన్ జు, మాంగనీస్ వంటి యాంటీఆక్సిడెంట్లు శరీర కణాలను రక్షిస్తాయి. వేరుశెనగల ఎర్రటి పైపొరలో కూడా శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. అందుకే వీటిని పొట్టు తీసేయకుండా తినడం మంచిది. పోషకాల పరంగా చూస్తే, వేరుశెనగలలో మెగ్నీషియం, పొటాషియం, రాగి వంటి ఖనిజాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. అలాగే విటమిన్ జు, మాంగనీస్ వంటి యాంటీఆక్సిడెంట్లు శరీర కణాలను రక్షిస్తాయి. వేరుశెనగల ఎర్రటి పైపొరలో కూడా శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి.

## చల్లని కాదు.. ఈ కుండ లస్సీకి ఫుల్ డిమాండ్



రోజు రోజుకు ఎండల తీవ్రత పెరుగుతోంది. అయితే పెరుగుతున్న ఉష్ణతాపంతో ఉపశమనం కోసం ప్రజలు చల్లని పానీయాలను ఆశ్రయిస్తున్నారు. మండుతున్న ఎండల్లో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రత్యేకంగా కొన్ని పానీయాల దుకాణాలు కూడా వెలిశాయి. రకరకాల కూల్ డ్రిక్స్ తోపాటు చెరుకు, ఇతర పండ్ల రసాల దుకాణాలు ఉండనే ఉన్నాయి. అయితే ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఈసారి కొత్తగా వెలసిన కుండ లస్సీ వైపు ప్రజలు మొగ్గుచూపుతున్నారు. దాహార్తిని తీర్చడంతోపాటు ఒంటికి చల్లదనాన్ని, శక్తిని ఇస్తున్న ఈ కుండ లస్సీ విశేషాలేమిటో ఇపుడు తెలుసుకుందాం. మార్చి నెల ఆరంభం నుండి ఆదిలాబాద్ జిల్లాలో ఎండలు మండిపోతున్నాయి.

మండే ఎండలకు..


చెమటలు పట్టిస్తున్నాయి. గరిష్ట ఉష్ణోగ్రత ఇప్పుడే 39 డిగ్రీల సెల్సియస్ కు చేరుకుంది. మార్చి నెలలోనే మంటలు రేపుతున్న ఎండ వేడిమితో జిల్లా ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ఇదివరకు ఉదయం పది కంటే ముందు ఇంటి నుండి కాలు బయట పెట్టేందుకు జంకిన ప్రజలు ప్రస్తుతం పది తర్వాత బయటకు వెళ్ళేందుకు ఆలోచిస్తున్నారు. ఈ పరిస్థితులలో వివిధ అవసరాల కోసం బయటకు వెళుతున్న ప్రజలు తమ దాహార్తిని తీర్చుకునేందుకు కూల్ డ్రింక్ దుకాణాలను ఆశ్రయిస్తున్నరు. కొబ్బరి బొండాలు, చెరుకు రసం తదితర దుకాణాలు పట్టణంలో బాగానే వెలిశాయి. అయితే ఈసారి ప్రజలు కొత్తగా ఏర్పాటు చేసిన కుండ లస్సీ వైపు మొగ్గుచూపుతున్నారు.

## పచ్చిమిరపకాయలు నెల రోజులైనా పాడవకుండా ఉండాలా?



మార్కెట్ నుండి తెచ్చిన రెండు రోజులకే పచ్చిమిరపకాయలు మెత్తబడి కుళ్ళిపోతున్నాయా? మనం ఒకేసారి ఎక్కువ మిరపకాయలు కొన్నా, సరిగ్గా నిల్వ చేయక సగం పారేయాల్సి వస్తుంది. డబ్బు, శ్రమ వృథా కాకుండా మిరపకాయలను నెల రోజుల పాటు తాజాగా ఉంచే అద్భుతమైన చిట్కాలు ఇప్పుడు తెలుసుకుందాం... భారతీయ వంటకాల్లో మిరపకాయలు అత్యంత ముఖ్యమైన భాగం. మనలో చాలామంది కారంగా ఉండే ఆహారం తినడం ఇష్టపడతారు. భోజనంతో పాటు మిరపకాయలు ఉండాలని కోరుకునే వారు కూడా ఎక్కువే. పచ్చిమిరపకాయలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అటువంటప్పుడు మిరపకాయలను సరిగ్గా ఎలా నిల్వ చేయాలో తెలుసుకోవడం చాలా అవసరం.సాధారణంగా మనం ఒకేసారి ఎక్కువ మిరపకాయలను కొనుగోలు చేస్తాం. అయితే అవన్నీ ఉపయోగించేలోపే కొన్ని పాడైపోయి వృథా అవుతుంటాయి. అందుకే మిరపకాయలను నిల్వ చేసే సరైన పద్ధతులు పాటించాలి. కొన్ని సులభమైన చిట్కాలు అనుసరించడం ద్వారా పచ్చిమిరపకాయలను ఎక్కువ రోజులు తాజాగా ఉంచుకోవచ్చు. నిల్వ చేసే పద్ధతులు: మొదటగా, పచ్చిమిరపకాయలు కొనేటప్పుడు అవి పూర్తిగా తాజాగా ఉన్నాయో లేదో చూసుకోవాలి. నిల్వ చేసేముందు మిరపకాయలు పొడిగా ఉండాలి. తడిగా ఉన్న మిరపకాయలు చాలా త్వరగా పాడైపోతాయి. సాధారణంగా మిరపకాయలు కాడ దగ్గర నుంచే కుళ్ళడం మొదలవుతుంది. కాబట్టి మిరపకాయలను ఇంటికి తెచ్చిన వెంటనే వాటి కాడలను తీసివేయండి. ఇలా చేస్తే అవి కుళ్ళిపోయే అవకాశాలు సుమారు 80% వరకు తగ్గుతాయి.

## గ్యాస్ టాబ్లెట్స్ ఎక్కువగా వాడుతున్నారా..?



మారుతున్న ఆహారపు అలవాట్లు, వేగవంతమైన జీవనశైలి.. ఇవి కలిసి మన ఆరోగ్యంపై నెమ్మదిగా ప్రభావం చూపుతున్నాయి. ముఖ్యంగా యువతలోనూ పెరుగుతున్న సమస్యలలో గ్యాస్ట్రిక్ ఒకటి. చిన్న అసౌకర్యంగా మొదలయ్యే ఈ సమస్య, నిర్లక్ష్యం చేస్తే పెద్ద అనారోగ్యాలకు దారి తీసే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. 20 ఏళ్లు దాటిన వారిలో ఈ సమస్య అధికంగా కనిపించడం ఆందోళన కలిగిస్తోంది. గ్యాస్ట్రిక్ అనేది కడుపులో ఆమ్లాల ఉత్పత్తి అధికమవడం వల్ల ఏర్పడే సమస్య. దీనివల్ల కడుపులోని లోపలి పొర దెబ్బతిని మంట, నొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయి. కడుపునొప్పి, ఆజీర్ణం, ఉబ్బరం, తరచూ త్రేన్పులు, వికార భావం ఇవన్నీ గ్యాస్ట్రిక్ సమస్యకు సంకేతాలుగా పరిగణించాలి. మన రోజువారీ అలవాట్లు కూడా ఈ సమస్యకు ప్రధాన కారణాలుగా మారుతున్నాయి. ఆహారం తినేటప్పుడు లేదా నీరు తాగేటప్పుడు తెలియకుండానే గాలి మింగడం, వేగంగా తినడం, మాట్లాడుకుంటూ భోజనం చేయడం, చూయింగ్ గమ్ నమలడం, స్ట్రాతో పానీయాలు తాగడం, పొగతాగడం వంటి అలవాట్లు కడుపులో గ్యాస్‌ను పెంచుతాయి. అలాగే పూర్తిగా జీర్ణం కాని ఆహారం పెద్ద ప్రేగులోకి వెళ్లి బ్యాక్టీరియా ద్వారా విచ్ఛిన్నమవడం వల్ల హైడ్రోజన్, కార్బన్ డయాక్సైడ్, మిథేన్ వాయువులు ఉత్పత్తి అవుతాయి.

## వైట్ లేదా సెమీ రెడ్ క్యాబేజ్.. ఆరోగ్యానికి ఏది మంచిది..

సెమీ రెడ్ క్యాబేజీ లో కాల్షియం ఆంథోసైనిన్స్ విటమిన్ జ ఖ ఎక్కువగా ఉండి వైట్ క్యాబేజీ కంటే ఆరోగ్యానికి మేలు ధర రైతు బజార్లో తక్కువగా ఉంటుంది. నేటి ఉరుకుల పరుగుల జీవితంలో మనం తీసుకునే ఆహారం ఎంత రుచిగా ఉందనే దానికంటే, అందులో ఎన్ని పోషకాలు ఉన్నాయి అనేది చాలా ముఖ్యం. కూరగాయల వినియోగంలో వైవిధ్యం పెరిగిన నేపథ్యంలో, మార్కెట్లో మనకు సాధారణంగా కనిపించే తెల్లటి క్యాబేజీతో పాటు, ఇప్పుడు 'సెమీ రెడ్ క్యాబేజీ' (గోధుమ లేదా ఎరుపు రంగులో ఉండే రకం) విరివిగా లభిస్తోంది. అయితే ఈ రెండింటిలో ఏది ఆరోగ్యానికి మంచిది? దేనిలో పోషకాలు ఎక్కువగా ఉంటాయి? ధరల వ్యత్యాసం ఎలా ఉంది? అనే అంశాలపై సమగ్ర విశ్లేషణ ఇక్కడ ఉంది. వైట్ క్యాబేజీ వర్సెస్ సెమీ రెడ్ క్యాబేజీ: సాధారణంగా అన్ని రకాల క్యాబేజీలలో కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. కానీ, తెల్ల క్యాబేజీతో పోలిస్తే సెమీ రెడ్ క్యాబేజీలో పోషక విలువలు కాస్త ఎక్కువగా ఉంటాయని నిపుణులు, రైతులు చెబుతున్నారు.



## కిడ్నీ సమస్యలు ఉన్నవారు పుచ్చకాయ తింటే ఏమవుతుందో తెలుసా..

వేసవి కాలం రాగానే మనం ఎక్కువగా తినే పండ్లలో పుచ్చకాయ ఒకటి. ఎండలు మండుతున్నప్పుడు శరీరానికి చల్లదనం అందించే ఈ పండు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. తక్కువ ధరలో సులభంగా లభించే ఈ పుచ్చకాయ పండు రుచికరమైనదే కాకుండా పోషకాల నిధిగా నిలుస్తుంది. ముఖ్యంగా ఇందులో సుమారు 92 శాతం నీరు ఉండటంతో, వేసవిలో డీహైడ్రేషన్ సమస్యను దూరం చేయడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. వేసవి కాలం రాగానే మనం ఎక్కువగా తినే పండ్లలో పుచ్చకాయ ఒకటి. ఎండలు మండుతున్నప్పుడు శరీరానికి చల్లదనం అందించే ఈ పండు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. తక్కువ ధరలో సులభంగా లభించే ఈ పుచ్చకాయ పండు రుచికరమైనదే కాకుండా పోషకాల నిధిగా నిలుస్తుంది. ముఖ్యంగా ఇందులో సుమారు 92 శాతం నీరు ఉండటంతో, వేసవిలో డీహైడ్రేషన్ సమస్యను దూరం చేయడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. డాక్టర్ అన్నుమణి దాస్ న్యూస్ 18 అస్సామీతో మాట్లాడుతూ ఎండాకాలంలో ఎక్కువగా చెమట పడటం వల్ల శరీరం నీరసం, అలసటకు గురవుతుంది. అలాంటి సమయంలో పుచ్చకాయ తినడం వల్ల శరీరానికి తక్షణ శక్తి లభించడమే కాకుండా, నీటి లోపం తీరుతుందని అన్నారు. ఇది శరీరాన్ని ఎప్పుడూ తాజాగా, హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది. అంతేకాకుండా, పుచ్చకాయలో విటమిన్ ూ, విటమిన్ జ, పొటాషియం, లైకోపిన్ వంటి ముఖ్యమైన పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని కాపాడటంలో, రక్తపోటును



నియంత్రించడంలో, చర్మాన్ని కాంతివంతంగా మార్చడంలో సహాయపడతాయి. డాక్టర్ అన్నుమణి దాస్ న్యూస్ 18 అస్సామీతో మాట్లాడుతూ ఎండాకాలంలో ఎక్కువగా చెమట పడటం వల్ల శరీరం నీరసం, అలసటకు గురవుతుంది. అలాంటి సమయంలో పుచ్చకాయ తినడం వల్ల శరీరానికి తక్షణ శక్తి లభించడమే కాకుండా, నీటి లోపం తీరుతుందని అన్నారు. ఇది శరీరాన్ని ఎప్పుడూ తాజాగా, హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది. అంతేకాకుండా, పుచ్చకాయలో విటమిన్ ూ, విటమిన్ జ, పొటాషియం, లైకోపిన్ వంటి ముఖ్యమైన పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని కాపాడటంలో, రక్తపోటును నియంత్రించడంలో, చర్మాన్ని కాంతివంతంగా మార్చడంలో సహాయపడతాయి. పుచ్చకాయలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీర కణాలను రక్షించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ముఖ్యంగా లైకోపిన్ అనే పదార్థం శరీరంలో ఉన్న హానికరమైన ఫ్రీ రాడికల్స్‌ను తగ్గించి, క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తుంది. అలాగే ఇందులో ఉండే సిట్రులిన్, ఆర్జినిన్ వంటి అమినో ఆమ్లాలు రక్త ప్రసరణను మెరుగుపరచి, రక్తపోటును తగ్గించడంలో సహాయపడతాయి. పుచ్చకాయలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీర కణాలను రక్షించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ముఖ్యంగా లైకోపిన్ అనే పదార్థం శరీరంలో ఉన్న హానికరమైన ఫ్రీ రాడికల్స్‌ను తగ్గించి, క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తుంది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.